

హైదరాబాద్ వార్త

# బీబీకాఆలం ఊరేగింపునకు శ్రీ దేవి ఏనుగు



కేరళలోని కోజికోడ్‌కు చెందిన ఆడ ఏనుగు (శ్రీ దేవి)

**చార్మినార్, జూన్ 19 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీ డబీర్‌పురలోని చారిత్రాత్మక బీబీకా ఆలం ఊరేగింపు ఈనెల ఇరవై ఆరవ తేదీన పాతబస్తీలో జరగ నున్నది. కాగా బీబీకాలం ఊరేగింపులో పాల్గొనటానికి కేరళలోని కోజికోడ్‌కుచెందిన ముప్పై నాలుగు సంవత్సరాలు వయస్సు గల ఆడ ( శ్రీ దేవి) ఏనుగు పాతబస్తీకి చేరుకుంది. డబీర్‌పుర నుంచి చార్మినార్, గుల్జారాహౌస్, పంజేషా, మీరాలం మండి ,దారుషిఫా ప్రాంతాలు మీదుగా చాదర్‌ఘాట్ వరకు కొనసాగనున్న ఊరేగిం పుకు నిజాం ట్రస్ట్, షియా ముస్లిం అంజుమన్ బృందాలు, అసుర్ ఖానా నిర్వాహకుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చురుకుగా కొనసాగు తున్నాయి. ఈ నెల 20వ తేదీ శనివారం పాతబస్తీలోని ప్రధాన రహదారులలో కేరళ నుంచి తీసుకు వచ్చిన ఏనుగుతో రిహార్సల్ నిర్వహించనున్నారు.



# అటు ఆందోళనలు.. ఇటు అభివృద్ధి జాడలు

## - కేబీఆర్ చుట్టూ కొనసాగుతున్న పనులు - వన్‌వే ట్రాఫిక్ ఏర్పాటుకు సిద్ధం

**జూబ్లీహిల్స్, జూన్ 19, ప్రభాతవార్త:** ఒకవైపు పర్యావరణ ప్రేమికుల ఆందోళనలు.. మరోవైపు అభివృద్ధికి పడుతున్న అడుగులు.. వెరసి కేబీఆర్ జాతీయ ఉద్యానవనం చుట్టూ ప్రభుత్వం చేపడుతున్న హెచ్‌సిటి అభివృద్ధి పనులు ఇప్పుడు వేగిరంగా సాగుతున్నాయి.. నగరంలో ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు ప్రభుత్వం ఈ పనులకు ఉపక్రమించింది.. పనుల నేపథ్యంలో ఉద్యానవనం చుట్టూ ఉన్న పచ్చదనంపై గొడ్డలివేటు వేస్తున్నారంటూ మరోవైపు పర్యావరణ ప్రేమికులు గత కొంత కాలంగా సేవ్ కేబీఆర్ పేరుతో ఆందోళనకు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.. ట్రాఫిక్‌కు శాశ్వత పరిష్కారమని వాహనదారులు, కొందరు అధికారులు చెబుతుంటే పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని పర్యావరణ ప్రేమికులు ఈ ఆందోళన కొనసాగిస్తున్నారు.

**రూ. 1090 కోట్లతో..**

హెచ్ సిటి(హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్)లో భాగంగా కేబీఆర్ ఉద్యానవనం చుట్టూ ఏడు ఫ్లైఓవర్లు, 7 అండర్ పాస్‌లు, కూడళ్ల అభివృద్ధి, రహదారి విస్తరణ, ట్రాఫిక్ మెరుగుదల పనులు చేపడుతుంది. ఇప్పటికే బంజారాహిల్స్ రోడ్ నంబరు 2లో పనులను ప్రారంభించింది. ఇక్కడే కాకుండా క్యాన్సర్ ఆసుపత్రి కూడలి, రోడ్ నంబరు 12 కూడలిలో అండర్‌పాస్‌ల పనులను చేపడుతుంది. తాజాగా కేబీఆర్ ఉద్యానవనం నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టుకు వెళ్లే దారిలోనూ పనులు ప్రారంభించింది. ఈ ఏడాది చివరికి లేదా వచ్చే ఏడాది మొదటి ఆరు నెలల్లోగా పనులు పూర్తి చేసి అప్పగించాలని పనులు చేపడుతున్న ఎంఈఐఎల్(మేఘా) సంస్థ పనులను వేగంగా ముందుకు సాగిస్తుంది. ఈ క్రమంలోనే ఒకవైపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుంది. వాహనదారులు కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే ఇప్పటికే ట్రాఫిక్ పోలీసులు ప్రత్యామ్నాయంగా పలు మార్గాలు సూచించింది. వాహనదారులు ఆయా మార్గాలను ఉపయోగించుకోవాలని పలుమార్లు విజ్ఞప్తి చేసింది. అంతేకాకుండా జూబ్లీహిల్స్ డివిజన్ ఏసిపి కట్టా హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఇప్పటికే సైన్ బోర్డులు సైతం ఏర్పాటుచేసి వాహనదారులకు తెలియజేసేలా రహదారుల పక్కన బోర్డులు ఏర్పాటుచేశారు. ఈ నెల 21 నుంచి కేబీఆర్ ఉద్యానవనం చెట్టూ వన్ వే ఏర్పాటుచేయడానికి అవసరమైన ఏర్పాట్లను ఇప్పటికే అధికారులు సిద్ధం చేశారు. అభివృద్ధి పనుల నేపథ్యంలో తాత్కాలికంగా ట్రాఫిక్ ఇబ్బందులు ఉంటాయని ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నారు. అయితే రహదారి విస్తరణ పనులు చేపడితే వాహనదారుల ఇబ్బందులు తగ్గే అవకాశం ఉందని పలువురు వాహనదారులు సూచిస్తున్నారు. ఈ దిశగా జీహెచ్‌ఎంసీ ముందుడుగు వేయాల్సి ఉంది.

### సేవ్ కేబీఆర్ పేరుతో..

సేవ్ కేబీఆర్ పేరుతో ఇప్పటికే పర్యావరణ ప్రేమికులు పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. కేబీఆర్ చుట్టూ చేపడుతున్న అభివృద్ధి పనుల నేపథ్యంలో మొత్తం 1942 చెట్లపై ఈ ప్రభావం పడుతుందని చెబుతున్నారు. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టును ఆశ్రయించడం కోర్టు కేబీఆర్ ఉద్యానవన ఎకో-సెన్సిటివ్ జోన్‌లో చెట్టు నరకవద్దని తేల్చిచెప్పింది. దీంతో జియో మ్యాపింగ్ చేపట్టాలని భావించి ఇప్పటికే 672 చెట్లకు పర్యావరణ ప్రేమికులు జియోట్యాగింగ్ చేశారు. నగరానికి ఊపిరితిత్తుల్లాంటి పచ్చదనాన్ని నాశనం చేస్తున్నారనేది పర్యావరణ ప్రేమికుల ఆలోచన. ప్రాజెక్టుకు సంబంధించిన డిటైల్ ప్రాజెక్ట్ రిపోర్టులు(డీపీఆర్)లు, నిర్మాణ నమూనాలు, ట్రాఫిక్ సిమ్యులేషన్ అధ్యయనాల సమాచారం, సమగ్ర పర్యావరణ ప్రభావ అంచనాకు సంబంధించిన వివరాలేవి ప్రభుత్వం చెప్పకుండా పనులు చేపడుతుందని వాపోతున్నారు. పచ్చదనాన్ని కాంక్రీట్‌తో కప్పేయవద్దని నిరసిస్తున్నారు.

### ట్రాక్ తప్పింది.. దీపుపు కాంతులు మాయం

అభివృద్ధి పనుల నేపథ్యంలో కేబీఆర్ ఉద్యానవనం చుట్టూ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సైకిల్ ట్రాక్ ఇప్పుడు లేకుండా పోయింది. రహదారిని విస్తరించడంతో దాని ఆనవాళ్లు లేకుండా పోయాయి. మరోవైపు మేయర్‌గా గద్వాల్ విజయలక్ష్మి బాధ్యతలు నిర్వహిస్తున్న చివరి నెలల్లో కేబీఆర్ ఉద్యానవనం వద్ద దాదాపు రూ. 80 లక్షలతో ఆధునిక విద్యుత్‌దీపాలను ఏర్పాటుచేశారు. ఇప్పుడు వాటి జాడ సైతం లేకుండా పోయింది. ఆయా దీపపు కాంతుల అందాలు లేకుండా ఇప్పుడు ఈ ప్రాంతం కళావిహీనంగా మారింది. మరోవైపు క్యాన్సర్ ఆసుపత్రి కూడలిలో ఉన్న పీవీ నర్సింహారావు విగ్రహాన్ని, రోడ్ నంబరు 12 కూడలిలో ఉన్న అగ్రసేన్ మహారాజ్ విగ్రహాలను సైతం తొలగించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇక్కడున్న కూడళ్లను ఇప్పటికే సగం మేర తొలగించారు.



సేవ్ కేబీఆర్ అంటూ నినదిస్తున్న పర్యావరణ ప్రేమికులు



క్యాన్సర్ ఆసుపత్రి కూడలిలో కొనసాగుతున్న పనులు

# రెండున్నర ఏళ్లలో సిఎం రేవంత్ చేసింది గుండు సున్నా

## -ఎన్నికల హామీలు అమలులో ఘోర వైఫల్యం
## -బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



సమావేశంలో ప్రసంగిస్తున్న కెటిఆర్

**అల్వాల్, జూన్ 19 ప్రభాతవార్త:** సీఎం రేవంత్ ఎన్నికలకు ముందు ఇచ్చిన వంద రోజులు హామీ ఏమి అయ్యిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ప్రశ్నించారు. రెండున్నర ఏళ్ళు అవుతున్నా ప్రజలను గాలికి వదిలేసి పబ్బం గడుపుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రశ్నించే వారి గుండెలులో నిద్ర పోతా పేగులు తీసి మెడలో వేసుకుంటా అనే డైలాగులు తప్ప చేసింది ఏమీ లేదన్నారు. కెసిఆర్ మరలా సీఎం అయితేనే రాష్ట్రానికి మనుగడ ఆ దిశగా పార్టీ శ్రేణులు పని చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం అల్వాల్‌లో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో మల్కాజిగిరి నియోజకవర్గం విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో జరిగింది. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంబిటి మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీఎం రేవంత్ పని తీరును ఎండగట్టడంతో పాటుగా సర్‌పై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. రెండున్న ఏళ్ళ మొదటి ఆఫ్ సినిమా ఘోరంగా విఫలయం అయ్యిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై కెటిఆర్ చలోక్తులు విసిరారు. భూదందాలు, వ్యాపారాలు తప్ప కాంగ్రెస్ ఏమి చేసిందన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క ప్రాజెక్టును అయినా కట్టారా అని ప్రశ్నించారు. తమ హాయంలో ప్రారంభమైన అభివృద్ధి పనులకు రంగులు వేసి ప్రారంభోత్సవాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఏ ఒక్కరిని కదలించినా ప్రభుత్వ పనితీరుపై ఆగ్రహంతో ఉన్నారని పేర్కొన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గం ఎవరి జాగీరు కాదని రౌడీయిజం చేస్తామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బెంగాల్, బీహార్ రాష్ట్రాలులో జరిగిన ఓట్లు తొలగింపు ప్రక్రియకు సంబంధించి నివృతి చేశారు. ప్రతి బూత్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకని బిఎల్‌ఓల సహకారంతో అర్హుల ఓట్లు తొలిగిపోకుండా కృషి చేయాలని కోరారు. ఓటు హక్కు ప్రాధాన్యత, ఓటరు సవరణ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. స్లైడ్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్న వారికి సర్‌కు సంబంధించి కీలకమైన విషయాలను కెటిఆర్ విశదీకరించడం జరిగింది. అంతకు ముందు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ప్రతిపక్షంలో ఉన్నా ప్రజా శ్రేయస్సు కోసం పని చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు రాగిడి లక్ష్మారెడ్డి మాజీ కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనీల్ కిషోర్, జగదీష్ గౌడ్, సునిత రాము యాదవ్ నేతలు డోలి రమేష్, అనీల్ కిషోర్, చింతల శ్రీనివాస్ రెడ్డి, వెంకన్న, బద్దం పరుశరామి రెడ్డి, జికె హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అభివృద్ధి కోసం శాస్త్రీయ ఎరువులు వినియోగాన్ని ప్రోత్సహించాలి

## -విద్యార్థులకు రసాయన ఎరువులు,నెల ఆరోగ్య నిర్వహణపై అవగాహన





**అత్తాపూర్ జూన్ 19, ప్రభాతవార్త :** భూమి ఆరోగ్య పరిరక్షణ మరియు సుస్థిర వ్యవసాయ అభివృద్ధి కోసం శాస్త్రీయ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని పలువురు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఖేత్ బచావో అభియాన్" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాజేంద్రనగర్‌లోని భారతీయ నూనెగింజల పరిశోధన సంస్థలో ఎరువుల సమతుల్య వినియోగం, పరిమిత రసాయన ఎరువుల వినియోగం మరియు నేల ఆరోగ్య నిర్వహణపై అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. రైతులు మరియు వ్యవసాయ రంగానికి సంబంధించిన విద్యార్థుల్లో ఎరువులను శాస్త్రీయ పద్ధతిలో, అవసరమైన మోతాదులో మాత్రమే వినియోగించడం, అధిక రసాయన ఎరువుల వాడకం వల్ల నేల సారవంతత తగ్గిపోవడం, భూమి ఆరోగ్యం దెబ్బతినడం వంటి సమస్యలపై అవగాహన కల్పించారు. నేల పరీక్షల ఆధారంగా పోషక నిర్వహణ, సమగ్ర పోషక నిర్వహణ పద్ధతులు, పర్యావరణ హిత వ్యవసాయ విధానాలు గురించి శాస్త్రవేత్తలు వివరించారు. అధిక ఎరువుల వినియోగం వల్ల నేల నాణ్యత తగ్గడం, సాగు ఖర్చులు పెరగడం, పంట దిగుబడులపై ప్రతికూల ప్రభావం పడటం మరియు పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం వంటి అంశాలను వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా నేల ఆరోగ్య పరిరక్షణ, సుస్థిర వ్యవసాయం, శాస్త్రీయ ఎరువుల నిర్వహణ మరియు భవిష్యత్ తరాలకు సురక్షితమైన వ్యవసాయ భూములను కాపాడుకోవా ల్సిన అవసరాన్ని ప్రతి ఒక్కరికీ తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రొఫె సర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు, శాస్త్రవేత్తలు, టెక్నికల్ అసిస్టెంట్లు, సీనియర్ రీసెర్చ్ ఫెలోస్, టెక్నికల్ ప్రాజెక్ట్ స్టాఫ్ ,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ముగ్ధమనోహరం లక్ష్మీసాయి, అక్షర కూచిపూడి రంగప్రవేశం



**రవీంద్రభారతి, జూన్ 19 ప్రభాతవార్త :** శ్రీశారద నృత్యనికేతన్ ఆధ్వర్యంలో సంస్థ నాట్యగురువు ఎం. శైలజప్రసాద్ శిష్యురాలు వి. లక్ష్మీసాయి అక్షర కూచిపూడి రంగప్రవేశం ముగ్ధమనోహరంగా సభికులకు కన్నుల పండువ చేసింది. గురు శైలజప్రసాద్ సుశిక్షణలో పూర్తిగా రాటుదేలిన సాయి అక్షర ఇప్పటికే పలు ప్రతిష్ఠాత్మక వేదికలలో కూచిపూడి నృత్యప్రదర్శన కావించి అవార్డులు, రివార్డులు కైవసం చేసుకోవడం విశేషం. విశ్వవిఖ్యాతిగాంచిన జాతీయ కళావేదిక రవీంద్రభారతి ప్రధాన మంది రంలో తన కూచిపూడి రంగప్రవేశాన్ని రంగపూజానంతరం నాటరాగం ఆదితాళంలో విఘ్నదేవు డిని స్మరిస్తూ శ్రీ మహాగణపతి అంశంతో ప్రారంభించి మహదేవ శివశంభో, అన్నమా చార్య కీర్తన శ్రీమన్నారాయణ, భామాకలాపం-ప్రవేశ ధరువు, అన్నమాచార్య కీర్తన కులుకక నడవర, నారాయణతీర్థ తరంగం మరకట మణిమయ, త్యాగరాజ కృతి శ్రీ రఘుకులమందు, తిల్లానా చివరిగా రేవతిరాగం మిశ్రఛాపు తాళంలో నాగస్తుతి అంశా లను అత్యంత అద్భుత హావభావాలు ఒలికిస్తూ శృతిలయబద్ధంగా నాట్యవిన్యాసంతో ఆహుతులను మంత్రముగ్ధులను చేసింది. గురు శైలజాప్రసాద్ నట్టువాంగం, కొరియో గ్రఫీ సమకూర్చగా మంథ శ్రీనివాస్ గాత్రం, శ్రీధరాచార్య మృదంగం, సాయికుమార్ వయోలిన్, డా. శ్రీకాంత్ తబల, రమణ వేణువు, సాయిప్రసాద్ వీణతో అద్భుత వాద్యసహకారం అందించి లక్ష్మీసాయి అక్షర కూచిపూడి రంగప్రవేశాన్ని మరింత రక్తిక ట్టించారు. ఈ కార్యక్రమానికి అతిథులు హాజరైన ప్రముఖులు కళాకారిణి లక్ష్మీసాయి అక్షరను ఘనంగా సత్కరించి ముందుందు దేశం గర్వించదగ్గ గొప్ప నాట్యకళాకారిణిగా అత్యున్నత శిఖరాలను అధిరోహించి కీర్తిపతాకాన్ని ఎగురవేయాలని సూచిస్తూ శుభాశీస్సులు, గురువు శైలజప్రసాద్‌కు అభినందనలు తెలిపారు.

# కిషన్‌బాగ్ నజమ్‌నగర్‌లో గుర్తింపులేని పాఠశాల సీజ్



పాఠశాలను సీజ్ చేస్తున్న డిప్యూటీ ఈవో సుమన్, ఐఓఎస్ నరేందర్ యాదవ్

**చాంద్రాయణగుట్ట, జూన్ 19, ప్రభాతవార్త :** నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ఒక ప్రైవేటు పాఠశాలను విద్యాశాఖ అధికారులు గురువారం సాయంత్రం సీజ్ చేశారు. బహదూర్‌పురా జోన్ (విద్య)-2, కిషన్‌బాగ్, నజమ్‌నగర్‌లో ప్రభుత్వ గుర్తింపు లేకుండా బాల శ్రీ చైతన్య మోడల్ స్కూల్ నిర్వహిస్తున్నారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్యకు ఫిర్యాదు అందింది. బహదూర్‌పురా జోన్ ఉప విద్యాశాఖ అధికారి ఆర్. సుమన్, జోన్-2 ఉప పర్యవేక్షణాధికారి (ఐఓఎస్) ఎస్. నరేందర్ యాదవ్‌లను సంబంధిత పాఠశాల గురించి నివేదిక అందజేయాలని ఆదేశించారు. వారి నివేదిక ప్రకారం పాఠశాలకు ఎలాంటి గుర్తింపు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా ఈ యేడాది స్థానికంగా శాఖను నడుపుతున్నట్లు తేలింది. పాఠశాల అనుమతి కోసం అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలలో ఆన్‌లైన్లో పీటీఓ దరఖాస్తు చేసుకోవాల్సి ఉండింది. అయితే అదేది లేకుండా జూన్‌లో పాఠశాలను నిడిపిస్తున్నారు. దీంతో డీఈఓ యాదయ్య ఆదేశాల మేరకు అధికారులు ఆ పాఠశాలను సీజ్ చేశారు. జోన్ పరిధిలో నడిచే గుర్తింపులేని ప్రైవేటు పాఠశాలలపై ఇక నుండి దృష్టి సారించనున్నట్లు డిప్యూటీ ఈవో సుమన్ పేర్కొన్నారు.

# నెక్స్ ప్రీమియా మాల్ గేమింగ్ జోన్ నిర్లక్ష్యం

## - ఆరేళ్ల చిన్నారి చేతికి తీవ్ర గాయం

**జూబ్లీహిల్స్, జూన్ 19, ప్రభాతవార్త:** ఎర్రమంజిల్‌లోని నెక్స్ ప్రీమియా మాల్‌లో ఉన్న బస్టర్జ్ గేమింగ్ జోన్ యాజ మాన్యం నిర్లక్ష్యం కారణంగా ఆరేళ్ల చిన్నారికి తీవ్ర గాయమైన సంఘటన పంజాగుట్ట ఠాణా పరిధిలో చోటుచేసుకొంది. పం జాగుట్ట పోలీసుల కథనం ప్రకారం.. లెఫ్టినెంట్ కల్నల్ బిపన్ సింగ్ నేగి జూన్ 8న సాయంత్రం 6 గంటల సమయంలో తన ఆరేళ్ల కుమార్తె షనాయాతో కలిసి ఎర్రమంజిల్‌లోని నెక్స్ ప్రీమియా మాల్‌లో ఉన్న బస్టర్జ్ గేమింగ్ జోన్‌కు వచ్చారు. గేమింగ్ జోన్‌లో చిన్నారి ఆడుతున్న క్రమంలో ఫోమ్ పిట్‌లో పడిపోయి కుడి చేతి మణికట్టు విరిగింది. ఫోమ్ పిట్‌లో తగినంత ఫోమ్ లేకపోవడం, కింద ఉన్న గట్టి నిర్మాణ భాగం బయటపడటంతో చిన్నారి చేయి మణికట్టుకు బలంగా దెబ్బత లిగింది. ఇది గమనించిన లెఫ్టినెంట్ కల్నల్ గాయపడిన చిన్నా రిని ఆస్పత్రికి తరలించగా వైద్యులు చేతి ఎముక విరిగినట్లు నిర్ధారించి ప్లాస్టర్ వేశారు. గాయం కారణంగా ఆమె పలు వారాల పాటు పాఠశాలకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. జూన్ 12న గేమింగ్ జోన్‌కు వెళ్లిన లెఫ్టినెంట్ కల్నల్ అక్కడి భద్రతా లోపాలను వీడియోలో రికార్డు చేయడంతోపాటు, ఘటనను ప్రత్యక్షంగా చూసిన ఉద్యోగితో మాట్లాడాడు. జూన్ 15న మాల్ మేనేజర్‌కు ఈమెయిల్ ద్వారా సీసీటీవీ ఫుటేజీ, నిర్వ హణ రికార్డులు భద్రపరచాలని కోరినా వారి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఆధారాలు ధ్వంసం చేసే అవకాశం ఉందని భావించిన లెఫ్టినెంట్ కల్నల్ వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు నెక్స్ ప్రీమియా మాల్ మేనేజింగ్ డైరెక్టర్‌తో పాటు బస్టర్జ్ గేమింగ్ జోన్ యాజమాన్యం, సిబ్బంది నిర్లక్ష్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యాసంస్థల్లో ర్యాంక్స్ ఇంపార్టెంట్ కాదు.. సేఫ్ ఎన్విరాన్మెంట్ ముఖ్యం: సిపి సజ్జనార్





సమావేశంలో మాట్లాడుతున్న సీపీ సజ్జనార్, చిత్రంలో రవాణా శాఖ కమిషనర్ డా. కె. ఇలంబర్తి, జీహెచ్‌ఎంసీ కమిషనం ఆర్.వి.కర్ణన్, ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయెల్ డేవిస్

**హైదరాబాద్, జూన్ 19 ప్రభాతవార్త :** విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పాటించడం అన్నది అలవాటుగా మారాలని హైదరాబాద్ సీపీ సజ్జనార్ సూచించారు. ఇటీవల కాలంలో పిల్లలు క్రైమ్‌లో ఇన్వాల్వ్ అవుతున్నారని.. ఇది బాధ కలిగించే విషయమని తెలిపారు. మైనర్లు డ్రైవింగ్ చేస్తే అస్సలు క్షమించమని స్పష్టం చేశారు. శుక్రవారం రవీంద్రభారతిలో 'స్కూల్ పిల్లల భద్రతపై స్కూల్ యాజమాన్యాలు, సంబంధిత శాఖలతో ట్రాఫిక్ పోలీసులు సమావేశం నిర్వహించారు. రవాణా శాఖ కమిషనర్ డా. కె. ఇలంబర్తి, జీహెచ్‌ఎంసీ కమిషనం ఆర్.వి.కర్ణన్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల యునిసెఫ్ ప్రతినిధి డా. జెలాలెం బిర్హాను తఫెస్సే, జిల్లా అడిషనల్ కలెక్టర్ జితేందర్ రెడ్డి, టీజీఎస్ఆర్టీసీ ఈడీలు వెంకన్న, శ్రీధర్, డీఈఓ ఎస్. యాదయ్య, హెచ్‌సీఎస్‌సీ సెక్రటరీ జనరల సి. శేఖర్ రెడ్డి, తదితర సీనియర్ అధికారులు, వివిధ పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సీపీ మాట్లాడుతూ.. సిటీ పరిధిలో 3500లకు పైగా స్కూల్స్ ఉన్నాయని, వీటిలో 12 లక్షలకు పైగా విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. సేఫ్ స్కూల్ ఎన్విరాన్మెంట్ క్రియేట్ చేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పాటించడం అన్నది అలవాటుగా మారాలని సూచించారు.

విద్యాసంస్థల్లో ర్యాంక్స్ ఇంపార్టెంట్ కాదని.. సేఫ్ ఎన్విరాన్మెంట్ ముఖ్యమని సీపీ స్పష్టం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో స్కూల్ బస్సు డ్రైవర్లు పట్టుబడుతున్నారని తెలిపారు. విద్యార్థులు స్కూల్‌కు ఏ విధంగా వస్తున్నారనే దానిపై స్కూల్ యాజమాన్యం వద్ద పూర్తి రూట్‌మ్యాప్ ఉండాలన్నారు. పిల్లలు పాఠశాలకు వస్తున్నారంటే.. ఏం జరిగినా స్కూల్ యాజమాన్యానిదే బాధ్యత అని తేల్చిచెప్పారు. స్కూల్ బస్సులను నడిపే డ్రైవర్స్‌పై నిఘా ఉంచాలని సీపీ సూచించారు. ట్రాఫిక్ వాలంటీర్లు, మార్షల్స్‌ను విద్యాసంస్థలు నియమించుకోవాలని అన్నారు. పిల్లలు తెలిసీ తెలియక నేరాల్లో ఇన్వాల్వ్ అవుతున్నారని.. పిల్లలపై టీచర్స్, పేరెంట్స్ పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. స్కూల్ పరిసరాల్లో ఖచ్చితంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. స్కూల్ పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు అమ్మడం నేరమని... అలాంటి వాటిపై పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. పాఠశాలలు తమ మొత్తం నిర్మాణ విస్తీర్ణంలో 30 శాతం స్థలాన్ని పార్కింగ్ కొరకు కేటాయించాలని, రోడ్లపై వాహనాలను నిలిపి ట్రాఫిక్ జామ్‌లు సృష్టించరాదని, పాఠశాలల వద్ద సైనేజ్ బోర్డులు, జీబ్రా క్రాసింగ్‌లు, సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. స్కూల్ ఆటోలలో ఆరుగురు పిల్లల కంటే ఎక్కువ మందిని ఎక్కించవద్దని, ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

నగర ట్రాఫిక్ పోలీస్ జాయింట్ కమిషనర్ జోయెల్ డేవిస్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా నగర ట్రాఫిక్ పరిస్థితులను వివరించారు. నగరంలో వాహనాల సంఖ్య 92.96 లక్షలకు పెరిగిందని, ప్రతిరోజూ సగటున 1,500 కొత్త వాహనాలు రిజిస్టర్ అవుతుండగా.. ఈ ఏడాది జనవరి నుండి మే వరకు నగరంలో మొత్తం 1,604 రోడ్డు ప్రమాదాలు నమోదు కాగా, వాటిలో 141 ప్రాణాంతకమైనవి, 86 తీవ్ర గాయాలైనవి, 1,377 సాధారణ గాయాలైన కేసులు ఉన్నాయని వెల్లడించారు. ఇదే ఐదు నెలల కాలంలో 18 ఏళ్ల లోపు 128 మంది పిల్లలు బాధితులుగా మిగిలారని, వీరిలో ఏడుగురు ప్రాణాలు కోల్పోగా, నలుగురికి తీవ్ర గాయాలు, 117 మందికి సాధారణ గాయాలయ్యాయని తెలిపారు.

# మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి సీతక్క





సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి ధనసరి అనసూయ సీతక్క

**చాంద్రాయణగుట్ట, జూన్ 19, ప్రభాతవార్త :** పాలనా కేంద్రాలను ప్రతి తల్లి సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మహిళలు స్వయం సహాయక సంఘాలలో చేరి ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. మహిళల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. శుక్రవారం చాంద్రాయణగుట్ట నియోజకవర్గం రక్షాపురం, అరుంధతినగర్‌లో ఏర్పాటు చేసిన పాలన అంగన్‌వాడీ కమ్ క్రెచ్ కేంద్రాన్ని ప్రిన్సిపల్ సెక్రెటరీ అనితా రామచంద్రన్‌తో కలసి ప్రారంభించారు. ఎస్‌బీఐ ఫౌండేషన్, మొబైల్ క్రెచెస్ సంస్థల భాగస్వామ్యంతో అమలు చేస్తున్న ఎస్‌బీఐఎఫ్ ముస్కాన్ ప్రొవైడింగ్ ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్ త్రూ మోడల్ అంగన్‌వాడీ కమ్ క్రెచెస్" ప్రాజెక్టు కింద ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలు, శ్రామిక కుటుంబాలు, అసంఘటిత రంగంలో పనిచేసే మహిళలకు పాలన కేంద్రాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల వయస్సు గల పిల్లలను పాలన కేంద్రాల్లో చేర్చుకోవచ్చని తెలిపారు. మూడు సంవత్సరాల వయస్సు వచ్చిన తర్వాత అదే పిల్లలు అంగన్‌వాడీ వ్యవస్థ ద్వారా నిరంతర విద్యా, అభివృద్ధి సేవలను పొందవచ్చన్నారు. శిశువు జీవితంలోని తొలి వెయ్యి రోజులు శారీరక, మానసిక, మేధో వికాసానికి అత్యంత కీలకమని వివరించారు. ఈ దశలో పోషకాహారం, ఆరోగ్య పర్యవేక్షణ, ప్రేరణాత్మక అభ్యాసం, సమగ్ర సంరక్షణ అత్యంత అవసరమని తెలిపారు. ప్రభుత్వంతో భాగస్వామ్యం చేస్తూ ఆదర్శ అంగన్‌వాడీ కమ్ క్రెచ్ కేంద్రాలను ఏర్పాటు చేసిన ఎస్‌బీఐ ఫౌండేషన్, మొబైల్ క్రెచెస్ సంస్థలను మంత్రి అభినందించారు. అంతకుముందు మంత్రి సీతక్క కేంద్రాన్ని ప్రారంభించి అక్కడ ఏర్పాటు చేసిన విద్యా విభాగాలు, పోషకాహార కార్నర్, ఆరోగ్య పర్యవేక్షణ విభాగం, విశ్రాంతి గది, చిన్నారుల ఆట స్థలాలు, అభ్యాస వనరులను పరిశీలించారు. క్రెచ్ సిబ్బంది నిర్వహిస్తున్న కార్యకలాపాలు, చిన్నారుల అభ్యాస కార్యక్రమాల ప్రదర్శనలను ఆమె తిలకించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా కేంద్రాన్ని సందర్శించి అందుబాటులో ఉన్న సౌకర్యాలు, మౌళిక వసతులు, విద్యార్థుల సంఖ్య, మెనూ విధానం అమలు తదితర అంశాలను తెలుసుకున్నారు. కాగా హైదరాబాద్ జిల్లాలో మిషన్ శక్తి కింద మొబైల్ క్రెచెస్ సంస్థ సహకారంతో, ఎస్‌బీఐ ఫౌండేషన్ మద్దతుతో మొత్తం ఐదు పాలన అంగన్‌వాడీ కమ్ క్రెచ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పథకం అమలులో భాగంగా ప్రతి క్రెచ్ వర్కర్‌కు నెలకు రూ.5,500, ప్రతి క్రెచ్ హెల్పర్‌కు నెలకు రూ.3 వేల గౌరవ వేతనం చెల్లించనున్నట్లు అధికారులు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో పాలన పథకం అమలుకు సంబంధించి జిల్లా సంక్షేమ అధికారికి సుమారు రూ.2,67,200 నిధులు కేటాయించినట్లు వివరించారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ ఫౌండేషన్ ప్రెసిడెంట్ ప్రత్యూష్ మెహ్రోత్రా, ఎస్‌బీఐ ఫౌండేషన్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ రాజారామ్ చవాన్, మొబైల్ క్రెచెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చిరశ్రీ ఘోష్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు జేడీ మోతీ, అక్కేశ్వర్ రావు, సీడీపీవోలు, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, బాలల సంరక్షణ అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## డాక్టర్ గుళ్లపల్లి ఎన్ రావుకు ప్రతిష్టాత్మక అవార్డు



అవార్డును అందుకుంటున్న డాక్టర్ గుళ్లపల్లి ఎన్ రావు.

**జూబ్లీహిల్స్, జూన్ 19, ప్రభాతవార్త:** ఆరోగ్య రంగంలో సేవలకు గుర్తింపుగా ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల వ్యవస్థాపకులు డాక్టర్ గుళ్ళపల్లి ఎన్ రావుకు ప్రతిష్టాత్మక సంతోక్‌బా హ్యుమానిటేరియన్ అవార్డు 2026 దక్కింది. శ్రీ రామకృష్ణ నాలెడ్జ్ ఫౌండేషన్ ఈ పురస్కారాన్ని గుజరాత్‌లో జరిగిన ఒక వేడుకలో రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్, గుజరాత్ ఉప ముఖ్యమంత్రి హర్ష్ సంఘ్వీ, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ సమక్షంలో ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రావు మాట్లాడుతూ వ్యక్తిగతంగా తాను నమ్మిన సేవ, ప్రజల జీవితాలను మెరుగుపరచాలనే నిబద్ధతకు ప్రతీకగా నిలిచే ఈ అవార్డును అందుకోవడం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. నాణ్యమైన కంటి సంరక్షణను అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేసిన ఎందరో వ్యక్తులు, సంస్థల తరపున తాను ఈ అవార్డును స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఇరవై ఏళ్లుగా సంతోక్‌బా హ్యుమానిటేరియన్ అవార్డును అందుకున్న వారిలో రతన్ టాటా, 14వ దలైలామా, డాక్టర్ సుధా మూర్తి, డాక్టర్ సైరస్ పూనావాలా, శివ్ నాడార్, డాక్టర్ అభయ్ బ్యాంగ్, డాక్టర్ రాణి బ్యాంగ్, డాక్టర్ వర్గీస్ కురియన్, కైలాష్ సత్యార్థి, ఏఎస్ కిరణ్ కుమార్ ప్రముఖులు ఉన్నారు.

## అంగన్‌వాడీలో చిన్నారుల అక్షరాభ్యాసం



పిల్లలు, తల్లులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు.

**జూబ్లీహిల్స్, జూన్ 19, ప్రభాతవార్త:** రహమత్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట పేరుతో పిల్లలు, తల్లులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు ప్రత్యేకంగా రూపొందించిన ప్రచార టోపీలను ఏర్పాటుచేశారు. ర్యాలీ అనంతరం చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులు, ఉపాధ్యాయులు కలిసి అక్షరాలు దిద్దించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వేదవతి, కళ్యాణి, మౌనిక, ఆయ జయశ్రీ తదితరులు పాల్గొన్నారు. అంతకముందు అంగన్‌వాడీ టీచర్లు నేరుగా ఇంటింటికి తిరిగి పిల్లలను అంగన్‌వాడీకి పంపిచాలని కోరారు.

## పోలీసులు ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలి



సదస్సులో ప్రసంగిస్తున్న డీసీపీ రక్షితా కృష్ణమూర్తి

**ముషీరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** పోలీసులు ఉద్యోగ బాధ్యతలతో పాటు తమ ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలని సికింద్రాబాద్ డీసీపీ రక్షితా కృష్ణమూర్తి సూచించారు. శుక్రవారం దోమలగూడలోని రామకృష్ణమఠంలో హైదరాబాద్ పోలీస్ కమీషనర్ సజ్జనార్ ఆదేశాల మేరకు పోలీసులకు ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు, శారీరక ధృఢత్వంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై డీసీపీ పోలీసులు ఆరోగ్యంగా ఉండాలంటే ఎటువంటి ఆహారం తీసుకోవాలి అనే అంశంపై సూచనలు చేశారు. పోలీసులు ఫిట్‌నెస్ కోసం ఐదు గోల్డెన్ రూల్స్‌ను పాటించాలని, టైం ప్రకారం ఆహారం తీసుకోవాలని, తీసుకునే ఆహారంలో పచ్చి కూరగాయలు, పండ్లు తప్పకుండా ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. కండరాల పుష్టికి ఉపయోగపడే ప్రోటీన్‌లు ఆహారంలో ఉండాలని, సాల్ట్, సుగర్‌కు సంబంధించిన పదార్థాలు తక్కువగా తీసుకుంటూ, మంచి నీరు ఎక్కువగా తాగుతూ ఉండాలని సూచించారు. పోలీసులు తమ వృత్తిలో ఎప్పుడూ వత్తిడికి గురవుతూ ఉంటారని, అయిన ప్పటికీ ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకుంటూ, వ్యాయామంకు సమయం కేటాయిస్తూ, ఎల్లప్పుడూ ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ నుంచి స్నేహ మరియు ఇతర సిబ్బంది పోలీసులకు ఆహార విషయంపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ నర్సయ్య, గాంధీనగర్ ఏసీపీ యాదగిరి, గాంధీనగర్, దోమలగూడ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కళాకారులు గజారోహణ స్థాయికి ఎదగాలి

-తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి



డా. కె.వి.రమణాచారి సత్కరిస్తున్న మిమిక్రీ, మ్యాజిక్, మైమ్ కళాకారులు జీవిఎస్.రాజు, మల్లంరమేష్, చొక్కాపు తదితర ప్రముఖులు

**నాంపల్లి, జూన్ 19 ప్రభాతవార్త :** సాంస్కృతికరంగంలో కనీవిని ఎరుగని చరిత్రను సృష్టించి గజారోహణ సత్కారాన్ని పొందిన మహనీయుడు డా. నేరెళ్ళ వేణుమాధవ్ వేసిన మార్గంలో పయనించి ఆయన్ను స్ఫూర్తిగా కళాకారులు గజారోహణ స్థాయికి ఎదగాలని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి అన్నారు. 2009లో తిరుమలలో నేరెళ్ళ వేణుమాధవ్‌ను అధికారికంగా ఏనుగుపై ఊరేగించిన విషయాన్ని ఉటంకించారు. వేణుమాధవ్ వర్ధంతి సందర్భంగా రెడ్‌హిల్స్‌లోని డా. కె.వి.రమణాచారి క్యాంపు కార్యాలయంలో మిమిక్రీ కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కళారత్న జీవిఎస్.రాజు అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రమణాచారి విశిష్ట అతిథు లు మిమిక్రీ ప్రముఖ కళాకారులు చొక్కాపు వెంకటరమణ, మల్లం రమేష్, భవిరి శివ, జితేంద్ర, రాంబాబు, వీరబాబు, కాపర్తి నరేష్, సందీప్, హనుమంతరావు, నారాయణ, రామ్మోహన్, యామిని మధుసూదన్, మెజీషియన్లు రఘుబాబు, ప్రదీప్, కృష్ణమోహన్‌రావు తదితరులతో కలిసి వేణుమాధవ్ లఘు విగ్రహానికి పూలమాలవేసి ఘననివాళులర్పించి ప్రసంగించారు. 1981లో మొదలైన మిమిక్రీ, మ్యాజిక్, మైమ్ ఫెస్టివల్‌ను రమణాచారి గుర్తుచేస్తూ నేటికీ ఆ విధానాన్ని కొనసాగించడం హర్షదాయకమన్నారు. జివిఎస్.రాజు అధ్యక్షోపన్యాసంలో గురుదేవులు వేణుమాధవ్ సహనాన్ని, సాధనను కళాకారులు అలవరుచుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కళాకారులు డా. కె.వి.రమణాచారిని ఘనంగా సత్కరించారు. అనంతరం ఇతర అతిథులు ప్రసంగించారు.



ఎమ్మెల్యే శ్రీగణేష్ కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న దృశ్యం



లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్



దివ్యాంగ విద్యార్థులతో ఎమ్మెల్యే నవీన్‌యాదవ్



రాహుల్‌గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆసుప్రతిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న మిరియాల ప్రీతం

# భవిష్యత్ దేశ ప్రధాని రాహుల్‌గాంధీయే..

**కంటోన్మెంట్ పరిధిలో..**

**కంటోన్మెంట్, జూన్ 19 ప్రభాతవార్త:** దేశ యువతకు ఉపాధి అవకాశాల కల్పనే రాహుల్ గాంధీ ప్రధాన లక్ష్యమని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్‌కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో గణేష్ దేవాలయం చైర్మన్ అరవిందనయాదవన, కాంగ్రెస్ నేతలు చిర్రబోయిన వైష్ణవి యాదవ్, రాజేష్ యాదవ్, ధనలక్ష్మి, ముప్పిడి మధుకర్, దుద్దు సత్య నారా యణ, బద్రినాథ్ యాదవ్, సంతోష్ యాదవ్ పాల్గొన్నారు.

**హోలియా పాఠశాలలో**

**గన్‌ఫౌండ్రి, జూన్ 19ప్రభాతవార్త:** రాహుల్‌గాంధీ జన్మదినం కావడంతో చారిత్రాత్మకమైన గన్‌ఫౌండ్రిలోని హోలియా పాఠశాలలోనిర్వహించడం జరిగిందన్నారు. ముందుకుగా రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్ కుమార్‌యాదవ్, తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్‌తో కలిసి మంత్రి పొన్నంప్రభాకర్ కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు పండ్లు, నోట్‌బుక్స్, పెన్స్ పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

**కొంపల్లి డివిజన్‌లో**

**పేట్ బషీరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని కొంపల్లి డివిజన్‌లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టీపీసీసీ లేబర్ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా టీపీసీసీ లేబర్ సెల్ అధ్యక్షులు కందడి సుదర్శన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్కల ఉపేందర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ లేబర్ సెల్ అధ్యక్షులు కావలి గోపాల్ నాయకత్వం వహించారు. ముఖ్య అతిథులుగా మేడ్చల్ డీసీసీ ప్రధాన కార్యదర్శులు బైరి ప్రశాంత్ గౌడ్, అన్నారం గోపాల్ రెడ్డి, జిమ్మీ దేవేందర్ పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి డివిజన్ సోషల్ మీడియా ప్రతినిధి కావలి నవీన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్రోళ్ల కృష్ణ, అశోక్ రెడ్డి, అంజి ముదిరాజ్, వెంకట్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, ఖదీర్ బాయ్, లక్ష్మీపతి రాజు, సందీప్, శ్రీనివాస్, రాములు, నిజాం, నజీర్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై రాహుల్ గాంధీ జన్మదినాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.

**ఆశ్రయ్-ఆకృతి పాఠశాలలో**

**జూబ్లీహిల్స్, జూన్ 19, ప్రభాతవార్త:** శ్రీనగర్‌కాలనీలోని ఆశ్రయ్-ఆకృతి పాఠశాలలోని దివ్యాంగ్ విద్యార్థుల మధ్య కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వల్లాల నవీన్‌యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి వారితో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సారిక, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరిఫ్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎర్రగడ్డ డివిజన్ హేమావతినగర్‌లో నిర్వహించిన వేడుకల్లోనూ ఎమ్మెల్యే పాల్గొని నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు.

**సికింద్రాబాద్ పరిధిలో..**

**సికింద్రాబాద్, జూన్ 19 ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ 56వ జన్మదిన వేడుకలు శుక్రవారం సికింద్రాబాద్ పద్మారావునగర్‌లోని డీసీసీ కార్యాలయంలోఘనంగా నిర్వహించారు. అనంతరం జీరాలోని దివ్యాంగుల సంరక్షణ కేంద్రంలో సికింద్రాబాద్ డీసీసీ ప్రెసిడెంట్, తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ ముఖ్య అతిథిగా పాల్గొని దివ్యాంగులకు అల్పాహారం, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం సికింద్రాబాద్ డీసీసీ పరిధిలోని అన్ని డివిజన్లలో కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా జరిపారు. సికింద్రాబాద్ డిసిసి పరిధిలో 30 చోట్ల రాహుల్ గాంధీ బర్త్ డే వేడుకలను నిర్వహించారు.

**కొండాపూర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో**

**శేరిలింగంపల్లి, జూన్19 ప్రభాతవార్త :** భవిష్యత్ దేశ ప్రధానిగా రాహుల్‌గాంధీయే కాబోతున్నారని, దేశ యువతకు స్ఫూర్తిదాయకమైన నాయకుడని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు మిరియాల ప్రీతం అన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధినేత రాహుల్‌గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్‌పార్టీ యువజన నేత మిరియాల ప్రీతం ఆధ్వర్యంలో కొండాపూర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, ఆహార పదార్థాలను పంపిణీ చేశారు. అనంతరం ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలను అందిస్తున్న జిల్లా వైద్యాదికారి చంద్రకృష్ణను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పరదేశీ నాయుడు, విష్ణుమూర్తి, శ్రీను, చలం, కృష్ణమూర్తి, రామాంజనేయులు, త్రిలోచ పాల్గొన్నారు.

## జనప్రియనగర్‌లో ప్రారంభోత్సవానికి ముస్తాబైన రామాంజనేయ త్రికుటాలయం

**యూసుఫ్‌గూడ, 19 జూన్, ప్రభాతవార్త :** గాయిత్రి నగర్ డివిజన్ పరిధిలోని జనప్రియానగర్‌లో శ్రీ రామాంజనేయ త్రికుటాలయం ప్రారంభోత్సవ వేడుకలను ఈ నెల 20 శనివారం నుంచి 24వ తేదీ బుధవారం వరకు అంగరంగా వైభవంగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశారు. మూడు రోజులపాటు ఆలయ ప్రారంభోత్సవంలో డాక్టర్ శ్రీశ్రీశ్రీ ఆదిత్య పారాశ్రీ గురువు, సావిత్రి పీఠం పరపూజ్య అష్టోత్తర శత శ్రీ శంకరాత్మానంద సరస్వతీస్వామిలచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అదేవిధంగా నాలుగు రోజులపాటు విశేష పూజలు మహా యాగాలు నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు వివిధ సంక్షేమ సంఘాలు దాతలు, రాజకీయ నాయకులు పాల్గొననున్నారు.

20వ తేదీ శనివారం సాయంత్రం నూతన విగ్రహాల గ్రామోత్సవం నిర్వహిం చేందుకు ఏర్పాట్లు చేశారు. ఇక్కడికి వచ్చే భక్తులకు అన్ని విధాల సౌకర్యంగా ఉండేలా ఆలయ కమిటి సభ్యులు తగు ఏర్పాట్లను పూర్తి చేశారు. ఇప్పటికే ఆలయాన్ని వి ద్యుత్ అంతకరణలతో దేదిప్యమానంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సంక్షేమ సంఘం అధ్యక్షులు కొండమ్ శ్రీనివాసరెడ్డి, సలహాదా రులు పవన్‌కుమార్ పాటక్, గౌరవ అధ్యక్షులు రాజేందర్ గౌడ్, కార్యనిర్వాహణ అధ్యక్షులు నాగరాజు, దేవాలయ చైర్మన్ కొండమ్ ఆదిరెడ్డి, కార్యనిర్వాహణ అధ్యక్షులు సూర్యప్రకాష్, ప్రధాన కార్యదర్శి శ్యామ్‌సుందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఆదినారాయణ, కార్యనిర్వాహక అధ్యక్షులు ఆకుల సాయిరామ్, వైస్ చైర్మన్ తిరుపతిరావు, ఉపాధ్యక్షులు బండి పరుశురామ్, రాగిరెడ్డి, తోకల రాములు, కార్యని ర్వాహణ అధ్యక్షులు వెంకటేష్ ముదిరాజ్, కోశాధికారి మురళి, ఉప కోశాధికారి జంగయ్యగౌడ్, ఉపాధ్యక్షులు నితిన్ నాకోడ్, కోశాధికారి మోహన్, ఉపప్రధాన కార్యదర్శి మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగుల పాత్ర వెలకట్టలేనిది : మధుసూదనాచారి

**చిక్కడపల్లి జూన్ 19 ( ప్రభాతవార్త ) :** ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో వ్యవహరించాలని శాసనమండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా, టీఎన్‌జీవోస్ , టీజీవోస్ నూతన కార్యవర్గ సభ్యులకు అభినందన సత్కార కార్యక్రమం రాత్రి చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, శృతిలయ ఫౌండేషన్ మరియు సీవ్వెల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కొల్లేటి దామోదర్ గుప్త అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిధిగా సిరికొండ మధుసూదనాచారి సత్కరించి ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమ కాలంలో ఉద్యోగ సంఘాలు పోషించిన కీలక పాత్రను ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో టీఎన్‌జీవోస్ , టీజీవోస్ కార్యవర్గ సభ్యుల బాధ్యత పెరిగిందని, నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు.



ఉద్యోగ సంఘాల ప్రతినిధులను సత్కరిస్తున్న శాసనమండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి, కొల్లేటి దామోదర్ గుప్తా, గాయని ఆమని

ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం, శృతిలయ చైర్మన్ డాక్టర్ బొక్క భీం రెడ్డి, స్థాపక కార్యదర్శి, ప్రాముఖ్య గాయని ఆమని, ఉద్యోగ సంఘాల నాయకులు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాస రావు, ఎస్.ఎం. హుస్సేన్ ముజీబ్, బి. శ్యామ్, ముత్యాల సత్యనారాయణ గౌడ్, పారిశ్రామికవేత్త కే.భీమరాజు, కళ పత్రిక సంపాదకులు డాక్టర్ మహమ్మద్ రఫీ, కుసుమ భోగరాజు, ఎం.శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.

## పిఎంవిబిఆర్‌వై పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

**జీడిమెట్ల, జూన్ 19, ప్రభాతవార్త**

జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలోని పరిశ్రమలు ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకుని మరిన్ని ఉద్యోగ అవకాశాలను సృష్టించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పిలుపునిచ్చారు. శుక్రవారంజీడిమెట్ల ఇండస్ట్రియల్ అసోసియేషన్‌లో ప్రాంతీయ ఉపాధి కార్యాలయం, కూకట్‌పల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన పీఎంవీబీఆర్‌వై లబ్ధిదారులకు ప్రోత్సాహక నగదు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు ప్రోత్సాహక నగదు అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధనలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక ప్రగతిని ప్రోత్సహించేందుకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఉద్యోగ జీవితాన్ని ప్రారంభిస్తున్న యువతకు ప్రారంభ దశలో ఆర్థిక ప్రోత్సాహం అందించేందుకు ఫస్ట్ టైమ్ ఉద్యోగులకు రూ.15,000 వరకు ఒకేసారి ప్రోత్సాహక నగదు అందించడం ఈ పథకం ప్రత్యేకత అని పేర్కొన్నారు. అదనపు ఉద్యోగ అవకాశాలు కల్పించే సంస్థలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించడం ద్వారా ఉపాధి సృష్టిని వేగవంతం చేయడంతో పాటు దే





శంలో అధికారిక ఉద్యోగ వ్యవస్థను బలోపేతం చేయడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో కుత్బుల్లాపూర్ జోన్‌తో కలిపి ఈ పథకం ద్వారా 242 మంది యజమానులు సుమారు రూ.2.39 కోట్ల ప్రోత్సాహకాలు పొందగా, 9,841 మంది ఉద్యోగులు సుమారు రూ.5.29 కోట్ల ప్రయోజనాలు పొందినట్లు వెల్లడించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్థానిక యువతకు మరింత ఉపాధి కల్పించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్ సురేందర్ కుమార్, పీఎఫ్ ఉప కమిషనర్, అసిస్టెంట్ లేబర్ కమిషనర్, ఎన్‌ఏసీ హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్, జీడిమెట్ల ఇండస్ట్రియల్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. సాయి కిషోర్, అసోసియేషన్ సభ్యులు, పారిశ్రామికవేత్తలు, లబ్ధిదారులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## చిన్ననాటి నుంచే క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలి



రాజీవ్‌గాంధీనగర్‌లోని అగన్వాడి కేంద్రంలో చిన్నారులకు నోట్‌బుక్కులను పంపిణీ చేస్తున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ గౌడ్.

**యూసుఫ్‌గూడ, 19 జూన్, ప్రభాతవార్త :** చిన్న నాటి నుంచే క్రమశిక్షణతో కూడిన విద్యను అందించినప్పుడే భవిష్యత్‌లో రాణించగలుగుతారని సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ గౌడ్ అన్నారు. శుక్రవారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రాజీవ్‌గాంధీనగర్‌లో అగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు స్లేట్స్, నోట్‌బుక్కులను తన సొంత ఖర్చులతో అందజేశారు. పాఠశాలలు మొదలైన సందర్భంగా వారికి అన్ని విధాల సౌకర్యంగా ఉండేలా స్కూల్ కిట్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బర్కత్ అలీ, షఫియుద్దీన్, నజీర్, పనీర్, రవి, సురేష్, సంగం, నరసింహయాదవ్ పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలి : అరవింద్ కుమార్ యాదవ్

**చిక్కడపల్లి జూన్ 19 ( ప్రభాతవార్త ) :** విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అరవింద్ కుమార్ యాదవ్ ఆకాంక్షించారు. శుక్రవారం గాంధీనగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బింగి సాయికిర్త్ ఆధ్వర్యంలో జవహర్ నగర్ ఎస్ఆర్టీ క్వార్టర్స్ లోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను ఎం.అరవింద్ కుమార్ పంపిణి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు మారిశెట్టి నర్సింగ్ రావు, గుర్రం శంకర్ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యావకాశాలు



ఒప్పంద పత్రాలపై కరస్పాండెంట్ డాక్టర్ . సరోజా వివేక్ , ఎన్ఏ ఆర్ఏ జపాన్ హబ్ సహ వ్యవస్థాపకురాలు నాగనాథ్ సంతకాలు చేసిన దృశ్యం

**చిక్కడపల్లి జూన్ 19 ప్రభాతవార్త :** ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ చేరేలా చూడాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపైనే ఉందని తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి అన్నారు. శుక్రవారం బాగ్ లింగంపల్లి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విద్యాసంస్థల ప్రాంగణంలో ఈ ఒప్పంద పత్రాలపై కరస్పాండెంట్ డాక్టర్ . సరోజా వివేక్ , ఎన్ఏ ఆర్ఏ జపాన్ హబ్ సహ వ్యవస్థాపకురాలు నాగనాథ్ సంతకాలు చేశారు. ఈ ఒప్పందం వి ద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో అద్భుతమైన అవకాశాలను అందించడమే కాకుండా, రెండు దేశాల మధ్య విద్యా సంబం ధాలను, విద్యార్థులకు జపనీస్ భాష బోధన, విద్యార్థులకు జపనీస్ భాషా బోధన. సంస్కృతుల పరిచయం, జపాన్ పని సంస్కృతి , నిర్వహణ విధానాలపై అవగాహన కల్పించడం, శాస్త్ర సాంకేతికత, ఆవిష్కరణలు, వారసత్వ అంశాలపై సంయుక్త సదసులు, ప్రత్యేక శిక్ష ణా కార్యక్రమాల నిర్వహణ. కొత్త పుంతలు తొక్కిస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఈవో ప్రొఫెసర్ లింబాద్రి, డైరెక్టర్ యాదగిరి, నోడ ల్ ఆఫీసర్ ప్రొఫె సర్ గంటి కృష్ణ శర్మ, జపాన్ హబ్ వ్యవ స్థాపకులు రామభద్ర పాల్గొన్నారు.

## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్తా : ఎంపి వేం నరేందర్‌రెడ్డి



ఎంపి వేం నరేందర్‌రెడ్డికి వివోఏ, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలపై వినతిపత్రం అందజేస్తున్న మొగుళ్ళ రాజిరెడ్డి

**హైదరాబాద్ జూన్ 19 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న వివోఏ, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ప్రభుత్వ ముఖ్య సలహాదారు, రాజ్యసభ సభ్యులు వెం నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం గచ్చిబౌలి, రోలింగ్ హిల్స్‌లోని వేం నరేందర్‌రెడ్డి నివాసంలో ఐఎన్‌టీయూసీ తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షుడు, ఐకేపి వివోఏ సంఘం, ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ గౌరవ అధ్యక్షుడు మొగుళ్ళ రాజిరెడ్డి నేతృత్వంలో వివోఏ సంఘం, ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ అన్ని జిల్లాల అధ్యక్షులతో కలసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివోఏ మరియు ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వెం నరేందర్‌రెడ్డికు వినతి పత్రం అందజేశారు. ఐకేపి వివోఏలకు సమాన పనికి సమాన వేతనంగా నెలకు రూ.26 వేలు, ఉద్యోగ భద్రత, భీమా, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం నెలకు రూ.26 వేలు, ఉద్యోగ భద్రతతోపాటు ఎఫ్.టి.ఈ వంటివి అందజేయాలని మొగుళ్ళ రాజిరెడ్డి కోరారు. వెం నరేందర్ రెడ్డి వెంటనే స్పందించి సీఎం రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ కమిషనర్ దాన కిషోర్‌ల దృష్టికి తీసుకెళ్లి వీరి సమస్యలు త్వరలో పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఐఎన్‌టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. నాగన్నగౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీసాయినాధుని 16వ వార్షికోత్సవాలు



నేతాజీనగర్‌లో శ్రీసాయినాధునికి పూజలు నిర్వహిస్తున్న ్న భక్తులు,

**శేరిలింగంపల్లి, జూన్19 ప్రభాతవార్త**

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నేతాజీనగర్, గుల్‌మోహర్ పార్క్ శ్రీసాయిబృందావన క్షేత్రంలో శ్రీ సాయినాధుని 16వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు జోషి రాఘవేంద్రశర్మ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారికి పాదపూజ నిర్వహించారు. అమృత పతాంజలి యోగ గురు గారెల వెంకటేష్, అమృతముదిరాజ్ కుటుంబ సభ్యులు, మరో నలుగురు దాతల సహకారంతో భక్తులకు అన్నదాన సమారాధన కారయక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్‌యాదవ్, ఆలయ ప్రధాన అర్చకులు జోషి రాఘవేంద్రశర్మలు పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కాలనీలోని భక్తులందరూ సహ కుటుంబ సమేతంగా శ్రీ గురుదత్త సద్గురు సాయినాధుని దర్శించుకున్నారని బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్‌యాదవ్ తెలిపారు. సాయినాదుని దయతో ఈఏడాది వర్షాలు సకాలంలో వర్షాలు పడి, పాడిపంటలు బాగుండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, నెహ్రూ నగర్ శ్రీకాంత్, నరసింహ, నాందేవ్, బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర ఆర్గనైజింగ్ శెక్రటరీ సిరిపురం హరికృష్ణ, నారాయణ, మహిళ సంఘం చిట్టెమ్మలాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బోయిన భాస్కర్ కవిత్వం సందిగ్ధం ఆవిష్కరణ





సందిగ్ధం కవితా సంపుటి ఆవిష్కరణలో పాల్గొన్న ప్రముఖులు

**సికింద్రాబాద్, జూన్ 19 ప్రభాతవార్త:** ప్రముఖ కవి, రచయిత బోయిన భాస్కర్ రచించిన సందిగ్ధం కవితా సంపుటి ఆవిష్కరణ శుక్రవారం పద్మారావునగర్‌లో జరిగింది. స్కై కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో వెలువరించిన ఈ సంపుటిని ప్రముఖ సినీ గేయకవి, రచయిత మోనశ్రీ మల్లిక్ ముఖ్య అతిథి హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మోనశ్రీ మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా సమాజ శ్రేయస్సు కలిగిన రచనలు చేస్తున్న భాస్కర్ అభినందనీయులన్నారు. వారు మరిన్ని పుస్తకాలను వెలువరించి సమాజ చైతన్యంలో భాగస్వామి కావాలని ఆకాంక్షించారు. అనంతరం భాస్కర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కై కల్చరల్ అకాడమీ అధ్యక్షుడు సంజీవ్ కుమార్, జన జాగృతి అధ్యక్షుడు ముక్కెర సంపత్ కుమార్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఇ. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మొహర్రం సందర్భంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

: చార్మినార్ జోన్ డిసిపి ఖరే కిరణ్ ప్రభాకర్



సమావేశంలో మాట్లాడుతున్న డిసిపి ఖరే కిరణ్ ప్రభాకర్

**చార్మినార్, జూన్ 19 ప్రభాతవార్త :** మొహర్రం సందర్భంగా పాతబస్తీలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని చార్మినార్ జోన్ డిసిపి ఖరే కిరణ్ ప్రభాకర్ తెలిపారు. పాతబస్తీలోని సంజేరా ఫంక్షన్‌లో గురువారం రాత్రి దక్షిణ మండలం శాంతి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొహర్రం ఊరేగింపును పురస్కరించుకుని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండ గట్టి బందో బస్తును ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో మీర్‌చౌక్ ఏసిపి శ్యామ్ సుందర్, పీస్ కమిటి ప్రతినిధులు శ్రీ క్రిష్ణ శర్మ, ఖాజా మొయిజుద్దీన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## నాటి రాజకీయ నేతలను ఆదర్శంగా తీసుకోవాలి

**బేగంపేట జూన్ 19, ప్రభాతవార్త :** నాటి తరం రాజకీయ నాయకులను నేటి తరం ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కాంగ్రెస్ నాయకుడు అభిషేక్ అడపా అన్నారు. శుక్రవారం దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా బేగంపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ సభ్యులతో కల్సి బేగంపేట ఓల్డ్‌కస్టమ్స్ బస్తీ లోని నిరుపేదల షెల్టర్‌కు వచ్చి అక్కడ ఉన్న వారితో కేక్ కట్ చేయించి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం వారికి పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా అభిషేక్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఎంతో ముందు చూపు కలిగిన రాజకీయ నేతని, ముష్కరుల చేతిలో ఆయన ప్రాణాలు కోల్పోవడం నేటికీ కాంగ్రెస్ సభ్యులలో బాధను మిగిల్చిం



ఓల్డ్‌కస్టమ్స్ బస్తీ నిరుపేదల షెల్టర్‌లో పండ్లు పంపిణీ చేస్తున్న అభిషేక్.

దన్నారు. ఆయన ప్రధానిగా ఆనాడే సాఫ్ట్‌వేర్ రంగానికి ఎంతో భవిష్యత్ ఉంటుందని వివరించారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గౌస్, సలీం, మునీర్‌ఖాన్, నసీరుద్దీన్ (అడ్డు), సాయిబాబా, శంకర్, అయ్యూబ్, అజ్మల్, మాజిద్, అప్సర్, సురేష్, ప్రవీణ్, పాల్గొన్నారు.

## డాక్టర్ గురువారెడ్డి, మరో వైద్యుడుపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు

**జూబ్లీహిల్స్, జూన్ 19, ప్రభాతవార్త:** ప్రముక ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ గురువారెడ్డితో పాటు మరో వైద్యుడు పై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదైంది. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం... అమీర్‌పేటకు చెందిన డాక్టర్ సుధీర్ దారా, జూబ్లీహిల్స్‌లోని ఎపియోన్ పెయిన్ మేనేజ్‌మెంట్ సెంటర్ యజమాని. కాగా బేగంపేటలోని కిమ్స్ సన్‌షైన్ ఆసుపత్రికి చెందిన ఆర్థోపెడిక్ వైద్యుడు డాక్టర్ ఎ.వి. గురువరెడ్డి, కూకట్‌పల్లిలోని ల్యాండ్‌మార్క్ ఆసుపత్రికి చెందిన డాక్టర్ కె. సుధీర్ రెడ్డి తనను నిరంతరం వేధిస్తున్నారని సుధీర్ దారా పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. సోషల్ మీడియాలో తనను మోసగాడు, చీటర్ గా చిత్రీకరిస్తూ అసత్య ప్రచారం చేశారని, దీంతో తన వృత్తిపరమైన ప్రతిష్ఠ దెబ్బతినడంతో పాటు వైద్య సేవలపై ప్రతికూల ప్రభావం పడిందన్నారు. ఈ ప్రచారం కారణంగా తన క్లినిక్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని, సిబ్బంది, రోగులను భయభ్రాంతులకు గురి చేశారని, తనపై భౌతిక దాడికి కూడా ప్రయత్నించారని, దీంతో డయల్100కు సమాచారం ఇచ్చానన్నారు. తాను ఎస్సీ వర్గానికి చెందినందునే లక్ష్యంగా చేసుకుని ఈ చర్యలకు పాల్పడ్డారని, తమ ప్రభావాన్ని ఉపయోగించి తన వైద్య వృత్తికి ఆటంకం కలిగిస్తున్నారని, ఈ ఘటనలతో తనకు, కుటుంబ సభ్యులకు, క్లిని క్ సిబ్బందికి భద్రతాపరమైన ఆందోళనలు ఏర్పడ్డాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు ఎస్సీ, ఎస్టీ చట్టంలోని 3(1)(ఆర్), 3(1)(ఎస్), 3(1)(యూ) సెక్షన్లతో పాటు బీఎన్ఎస్‌లోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పాముతో ఆట.. యువకుడి ప్రాణాలు తీసింది

**అత్తాపూర్ జూన్ 19, ప్రభాతవార్త :** పాముతో ఆట ఓ యువకుడు ప్రాణాలు తీసింది. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకొంది. రాజేంద్రనగర్ పిల్లర్ నంబర్ 248 వద్ద ఓ యువకుడు రీల్స్ కోసం కోబ్రా పాము పిల్లను పట్టుకొన్నాడు. ఒక్కసారిగా పాము కాటు వేసింది. కాటేసిన మూడు గంటల్లో మృతి చెందాడు. సోషల్ మీడియా రీల్స్ మోజులో పడ్డి యువత ప్రాణాలను బలి తీసుకుంటోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఓటర్ సవరణపై శిక్షణతో మరింత అవగాహన


ఓటర్ సవరణ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న గుర్రం పవన్‌కుమార్ గౌడ్

**బేగంపేట జూన్ 19,ప్రభాతవార్త**

ఓటరు సవరణపై శిక్షణ కార్యక్రమంతో మరింత గా అవగాహన కలుగుతుందని,పద్మారావునగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ గుర్రం పవన్ కుమార్ గౌడ్ అన్నారు.శుక్రవారం బేగంపేట పాటిగడ్డ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాలు లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని బీ ఆర్ ఎస్ పార్టీకి చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఏజెంట్లు పాల్గొనాలని,ఓటర్లకు కూడా అవగాహన కల్పించాలని కోరారు.అర్హులైన ఓట్లు తొలగింపు కాకుండా చూడాలని,18సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకునేలా బాధ్యత తీసుకోవాలని చెప్పారు.ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుజాత,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కుమార్‌ల ఆధ్వర్యంలో జరిగిన శిక్షణలో బీఆర్ఎస్ నాయకులు టి.శ్రీహరి, డి.వి. నరేందర్ రావు,ఆరీఫ్,నాగలక్ష్మి,అనిత,అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మీపతి,ఏసూరి మహేష్,హన్మంతరావు,అశోక్‌యాదవ్,పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాలి


అడ్డగుట్ట ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిశీలిస్తున్న సి. ఆర్.పి.ఎఫ్.ప్రతినిధులు

**కంటోన్మెంట్,జూన్ 19 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో మంచినీరు, టాయిలెట్స్,ఫర్నీచర్, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాలని సి. ఆర్.పి.ఎఫ్.ప్రతినిధులు ఉదయ్ యాదవ్,ప్రవీన్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం అడ్డగుట్టలోని, ప్రభుత్వ ప్రాథమిక,ఉన్నత పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, విద్యా శాఖ అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు.

## యువత ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేస్తా


ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఓయు పీహెచ్‌డీ స్కాలర్ నిశాంత్

**అడ్డగుట్ట,జూన్ 19 ప్రభాతవార్త:** ఉస్మానియా విశ్వ విద్యాలయంలో పీజీ, పీహెచ్‌డీలు చేస్తున్న విద్యార్థులు, నిరుద్యోగ విద్యా వంతులు ఎదుర్కొం టున్న సమస్యలు, ఉద్యోగ నియామకాలను వేగవంతం చేయాలని ఓయు పిహెచ్‌డి స్కాలర్ జి.నిషాంత్ కుమార్ శుక్రవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్‌కు వినతిపత్రం అందజేశారు. అదే విధంగా కళాశాలల్లో అధ్యాపకులు (ఫ్యాకల్టీ) ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ తన దృష్టికి తెచ్చిన సమస్యలను సిఎం రేవంత్ రెడ్డికి తెచ్చి ఉన్నత విద్యను పూర్తి చేసిన యువతకు ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ,ప్రైవేట్ కళాశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు.

## బోనాల జాతర వివరాలను కమిషనర్‌కు వివరించిన ఈఓ


దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావును కల్సి ఆషాడ బోనాల జాతర వివరాలు తెలియజేస్తున్న ఈ ఓ గుత్తా.

**బేగంపేట జూన్ 19,ప్రభాతవార్త**

సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆషాడ బోనాల జాతర వివరాలను శుక్రవారం దేవాదాయ శాఖ కమీషనర్ హనుమంతరావును శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయ ఈ ఓ గుత్తా మనోహర్ రెడ్డి కల్సి తెలియజేసారు.ఈ సంవత్సరం ఆషాడ బోనాల ఉత్సవాలు జులై 19న ఘటాల ఊరేగింపు ప్రారంభం అవుతుందని,ఆగస్టు 2న అమ్మ వారికి బోనాలు సమర్పణ,3వతేదీన రంగం (భవిష్యవాణి) నిర్వహిస్తున్నట్లు ఈ ఓ కమీషనర్ కు తెలియజేసారు.కమీషనర్ ను కల్సిన వారిలో ఈ ఓ తో పాటు ఆలయ అర్చకులు ఉన్నారు.

## బోనాల అభివృద్ధి పనులకై మంత్రి పొన్నంకు వినతి


మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందిస్తున్న మజ్లిస్ నేత నాగరాజ్

**చాంద్రాయణగుట్ట, జూన్ 19, ప్రభాతవార్త :** రానున్న బోనాల పండుగను పురస్కరించుకొని పాతబస్తీ చాంద్రాయణగుట్ట పరిధిలోని అమ్మవారి ఆలయాల వద్ద పలు అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ హైదారబాద్ పార్లమెంట్ సభ్యులు, మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఓవైసీ రాసిన లేఖను మజ్లిస్ పార్టీ నేత కె.నాగరాజ్ శుక్రవారం జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి అందజేశారు. చాంద్రాయణగుట్ట శ్రీ కనక దుర్గ దేవాలయం, శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం, హరిజనబస్తీ శ్రీ నల్లపోచమ్మ దేవాలయం, కేశవగిరి హిల్స్ శ్రీ నల్లపోచమ్మ దేవాలయం, నారాయణ్‌బాగ్ శ్రీ రక్తమైసమ్మ దేవాలయం, కేశవగిరి శ్రీ చెన్న కేశవస్వామి దేవస్థానం, శ్రీ శివాలయం, శ్రీ చెన్న మల్లికార్జున స్వామి దేవాలయం, బండ్లగూడ ఏడుగుళ్ల, శ్రీ కట్టమైసమ్మ దేవాలయం, నల్లపోచమ్మ దేవాలయాల వద్ద రెండువైపుల ఆర్చీలు, ఎల్ఈడీ దీపాలు, కలరింగ్, పెయింటింగ్, సీసీరోడ్లు, ఫ్లోరింగ్, గ్రానైట్ నిర్మాణం వంటి అభివృద్ధి పనులు చేపట్టాలని ఆ లేఖలో పేర్కొన్నారు.

## 21న 'డ్రగ్ ఫ్రీ-యంగ్ ఇండియా' సామాజిక ఉద్యమం ప్రారంభం


శపథ్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రామ్ నివాస్ బన్సల్, దేవేంద్ర శాస్త్రీ తదతరులు

**సైఫాబాద్, జూన్ 19 ప్రభాతవార్త:** నేటి యువతను మాదకద్రవ్యాల నుంచి కాపాడే లక్ష్యంతో 'శపథ్'-అవర్ మిషన్, అవర్ రెస్పాన్సిబిలిటీ పేరిట 'డ్రగ్ ఫ్రీ-యంగ్ ఇండియా' సామాజిక ఉద్యమాన్ని అగర్వాల్ సమాజ్ ఆధ్వర్యంలో ఈ నెల 21న ప్రారంభిస్తున్నామని శపథ్ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు రామ్ నివాస్ బన్సల్, ప్రాజెక్ట్ డైరెక్టర్ దేవేంద్ర శాస్త్రీ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు శపథ్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. యువతలో రోజురోజుకు పెరిగిపోతున్న మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టెందుకు సమిష్టి కృషి అవసరమని, దీన్ని దృష్టిలో పెట్టుకుని ఈ నెల 21న హైదరాబాద్‌లో నౌబత్ పహాడ్, బిర్లాప్లాని టోరియంలోని భాస్కర ఆడిటోరియంలో తెలంగాణ పోలీస్ శాఖ, ఈగల్ ఫోర్స్ సహకారంతో పెద్ద ఎత్తున 'డ్రగ్ ఫ్రీ-యంగ్ ఇండియా' శపథ్ సామాజిక ఉద్య మాన్ని ప్రారంభిస్తున్నామని చెప్పారు. ఈ ఉద్యమాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బిసి సంక్షేమ శాఖ సలహాదారు వి.హనుమంతరావు, అగ ర్వాల్ సమాజ్ ముఖ్య సలహాదారు, రాజ్యసభ మాజీ సభ్యుడు డా.గిరీష్‌కుమార్ సంఘీ, ఎమ్మెల్యే టి.శ్రీనివా స్‌యాదవ్, రాష్ట్ర డిజిపి సి.వి. ఆనంద్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా తదితరులు పాల్గొంటా రని వారు వివరించారు. యువత, తల్లిదండ్రులు, ఉపా ధ్యాయులు, సామాజిక సంస్థలు, వైద్య నిపుణులు, చట్టం అమలు సంస్థలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి మాదకద్రవ్యాల వ్యతిరేక ఉద్యమాన్ని బలోపేతం చేయడమే శపథ్ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో శపథ్ పబ్లిక్ రిలేషన్స్ డైరెక్టర్ సునీల్ అగర్వాల్, సలహాదారులు రాజీవ్ అగర్వాల్, విశాల్ కేడియా, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ అనిల్‌సింగ్, ప్యాట్రన్లు అనిరు ధ్‌గుప్తా, నరేంద్ర గోయల్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బలోపేతంపై ఓబీసీ మోర్చా నేతలతో కీలక సమావేశం


సమావేశంలో పాల్గొన్న బీజేపీ శ్రేణులు

**మూసాపేట, జూన్ 19, ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ సంస్థాగత బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై బీజేపీ సీనియర్ నాయకులు కంచి మహేందర్ నివాసంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర, జిల్లా నాయకులతో శుక్రవారం కీలక సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, జిల్లా అధ్యక్షులు మంగేష్ విచ్చేసి కంచి మహేందర్‌ని కలిశారు.ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలతో కలిసి బీజేపీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ చేపట్టాల్సిన కార్యక్రమాలు, రాబోయే రోజుల్లో పార్టీ కార్యాచరణ, అలాగే రాష్ట్రంలోని పలు రాజకీయ, సామాజిక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజలకు మరింత చేరువ కావడం, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, యువత, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని నేతలు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఓబీసీ మోర్చా నాయకులు వినోద్ గౌడ్, సతీష్ గౌడ్, ఫతేనగర్ డివిజన్ నాయకులు బాలేష్, సురేష్, ఉషారాణి, శివ, అశోక్, చంద్, అరవింద్, కమలాకర్, రమేష్, రఘు, తిల్లు, మణికంఠ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.నాయకుల పరస్పర సమన్వయం, కార్యకర్తల ఉత్సాహంతో సమావేశం విజయవంతంగా సాగగా, పార్టీ అభివృద్ధి కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు.

## భక్తితోపాటు ధర్మాన్ని కాపాడాలి : శ్రీనివాస్‌గుప్త


మహంత్ అద్వైతానంద్ మహారాజ్ ఆశ్వీరవచనం తీసుకుంటున్న బోనాలశ్రీనివాస్‌గుప్త

**అఫ్జల్‌గంజ్,జూన్ 19ప్రభాతవార్త:** సమాజంలో ప్రజలు కులాలు,మతాలకు అతీతకంగా ధర్మాన్ని గౌరవించాలని,దీనికి తోడు భక్తితో పాటు ధర్మాన్ని కాపాడేందుకు గాను ప్రతి ఒకరు తమ బాధ్యతగా కృషి చేయాలని ప్రజా ఏక్తా జాతీయ పార్టీ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త అన్నారు. పురానాపుల్‌లోని బ్రహ్మణశీల మండల్,(ఆశ్రమంలో) మహంత్ అద్వైతానంద్‌జీ మహారాజ్,మహంత్ కొటారి ప్రశాంత్ దాస్‌జీ మహారాజ్ ఆద్వర్యంలో జరిగిన ప్రత్యేక పూజలు,భజన కార్యక్రమంలో ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త పాల్గొన్ని ఆశ్వీరవచనాలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో సోంపరి శ్రీకాంత్,అరవింద్ లతోపాటు భక్తులు పాల్గొన్నారు.

## వెంకయ్య నాయుడు సేవలు స్ఫూర్తిదాయకం


వెంకయ్య నాయుడుని సత్కరించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 19, ప్రభాతవార్త**

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సేవలు స్ఫూర్తిదాయకమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. వివేకానంద నగర్ కాలనీలో నిర్వహించిన సమీప బంధువు వివాహ వేడుకకు విచ్చేసిన భారత మాజీ ఉపరాష్ట్రపతి, పద్మ విభూషణ్ ముప్పవరపు వెంకయ్య నాయుడుని రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కలిశారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడుకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ సామాజిక, రాజకీయ అంశాలపై కొద్దిసేపు ఆత్మీయంగా చర్చించారు.దేశ సేవలో వెంకయ్య నాయుడు అందించిన విశిష్ట సేవలను, ఆయన రాజకీయ ప్రస్థానాన్ని వడ్డేపల్లి రాజేశ్వరరావు కొనియాడారు. ప్రజా జీవితంలో ఆయన చూపిన మార్గదర్శకత్వం, విలువలతో కూడిన రాజకీయ ప్రయాణం ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేత్రపర్వం...బంగారు మైసమ్మ వార్షికోత్సవం


ఆలయంలో కొలువైన బంగారు మైసమ్మ అమ్మవారు

**చాంద్రాయణగుట్ట, జూన్ 19, ప్రభాతవార్త :** పాతబస్తీ చాంద్రాయణగుట్ట చౌరస్తాలోని శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం 25వ వార్షికోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ పురోహితులు మహేష్ ఆధ్వర్యంలో అర్చకస్వాములు ఉదయం అమ్మవారికి పంచామృతాభిషేకం, అలంకరణ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం శాస్త్రోక్త పూజల నడుమ నాగదేవత ప్రతిష్ఠాపన, దుర్గా సహిత సర్పసూక్త హోమం, పూర్ణాహుతి, హారతి జరిగింది. ఆతరువాత అమ్మవారికి మహా నైవేద్యం సమర్పించారు. నిర్వాహకులు భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. కేశవగిరి శ్రీ లక్ష్మీచెన్నకేశస్వామి దేవస్థానం పాలక మండలి మాజీ చైర్మన్లు జుర్కి రాజేందర్ కుమార్, కె.నాగరాజు ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధ్యక్షులు నర్సింగ్‌రావు వారిని శాలువతో ఘనంగా సన్మానించారు. ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలు, మామిడి తోరణాలు, పూలమాలలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు ఎన్.నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శి నేతి పరమానందప్ప, ప్రతినిధులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం


లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న హన్మంత్‌రెడ్డి

**నిజాంపేట్, జూన్ 19, ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని సాయిబాబా నగర్, బాచుపల్లి ప్రాంతాలకు చెందిన అంబుగోల ప్రసాద్, మేకల రుద్రమదేవి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య చికిత్సకు అవసరమైన ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని ఆశ్రయించారు.వారి సమస్యపై వెంటనే స్పందించిన హన్మంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య చికిత్స, శస్త్రచికిత్స నిమిత్తం మొత్తం రూ.6 లక్షలు మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టారు. అనంతరం మంజూరైన సీఎం ఆర్ఎఫ్ ఎల్‌ఓసీ పత్రాలను బాధితులకు అందజేసి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేద ప్రజలకు గొప్ప వరమని అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని బాధితులకు శుభాకాంక్షలు తెలిపారు.

## సులభ్ కాంప్లెక్స్‌ల దోపిడీని ప్రభుత్వాలు అరికట్టాలి

### అశోక్ మాదిగ డిమాండ్

**సైఫాబాద్, జూన్ 19 ప్రభాతవార్త:** సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ పేరుతో కాంప్లెక్స్‌లలో జరుగుతున్న దోపిడీని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్టాలని తెలంగాణ ఆటో జెఎసి నాయకుడు ఎస్. అశోక్‌మాదిగ డిమాండ్ చేశారు. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని కాంప్లెక్స్ నిర్వహకులు ఇష్టం వచ్చినట్లుగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అసలు ఈ సంస్థ నాన్ ప్రాఫిట్ ఆర్గనేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నదని, ఇది ప్రజాసేవలతో ప్రజలకు నిరంతరం ఉపయోగపడాల్సిన సంస్థ కాగా ఆనేక అవకతవకలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. మూ త్ర విసర్జనకు ఏలాంటి రుసుం వసూలు చేయ కూడదని, కాని ఈ సంస్థలు 5 రూపాయల నుంచి 10 రూపాయల వరకు వసూలు చేస్తున్నాయని, అదే విధం గా టాయిలెట్స్‌కు, స్నానాలకు వెళ్ళినా 10 నుంచి 25 రూపాయల వరకు వసూలు చేస్తున్నారని ఆయన ఆరో పించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు ఈ దోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకుని ఈ దోపిడిని అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## వృత్తి నిబద్ధతతోనే అధికారులకు గుర్తింపు



**సికింద్రాబాద్, జూన్ 19 ప్రభాతవార్త:**

వృత్తి నిబద్ధతతోనే అధికారులకు గుర్తింపు లభిస్తుందని గాంధీ ఆసుపత్రి టీఎన్జీవో నాయకులు అన్నారు. సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రి ఇంచార్జీ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ) పద్మిని ప్రియదర్శిని జన్మదిన వేడుకలను శుక్రవారం గాంధీ ఆసుపత్రి టీఎన్జీవో యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి ఏడీ పద్మిని ప్రియదర్శిని కి బర్త్ డే విషెస్ తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీవో గాంధీ యూనిట్ ప్రెసిడెంట్ గంటా ప్రభాకర్ యాదవ్, సెక్రటరీ ప్రసన్న ఆనంద్, నాయకులు ఖలీమ్, శ్రవన్ కుమార్, మక్సూద్, జనార్ధన్, సరళ, విజయలక్ష్మి, సరిత, గోపాల్, సత్యనారాయణ, రహంబత్, రహీమ్, శ్రీనివాస్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## నూనె, గ్యాస్ లేకుండా ఆరోగ్యకరమైన వంటల పోటీలు...

### -మహిళలను అభినందించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు


మహిళలకు బహుమతులు అందజేస్తున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 19, ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మహిళా మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి విజయ భవాని అధ్యక్షతన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 ఏళ్ల సుపరిపాలన (సుశాసన్), వికసిత్ భారత్ జనకళ్యాణ్ కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం మేడ్చల్ జిల్లాలోని మోతీనగర్ కమ్యూనిటీ హాల్‌లో వినూత్నమైన వంటల పోటీలు నిర్వహించారు.ప్రస్తుత కాలంలో ఆరోగ్య పరిరక్షణ, సహజమైన ఆహారపు అలవాట్ల ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని నూనె, గ్యాస్ వినియోగం లేకుండా ఆరోగ్యకరమైన వంటలు తయారు చేసే విధంగా ఈ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 40 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డా. శిల్పా రెడ్డి, రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ మహిళల ప్రతిభ, సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. మహిళలు కుటుంబ ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ఆరోగ్యకరమైన వంట విధానాలపై అవగాహన పెంచడం అభినందనీయమని పేర్కొన్నారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. మహిళా సాధికారతకు దోహదపడే ఇలాంటి కార్యక్రమాలను మరింతగా ప్రోత్సహిస్తూ భవిష్యత్తులో కూడా నిర్వహించాలని సూచించారు.అనంతరం పోటీలలో విజేతలకు గ్యాస్ వినియోగం లేకుండా వంట చేసుకునేందుకు ఉపయోగపడే ఎలక్ట్రిక్ కుక్కర్లు, రైస్ కుక్కర్లు, కెటిల్స్ తదితర బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ మాజీ కన్వీనర్ శ్రీకర్ రావు, మోతి నగర్ డివిజన్ అధ్యక్షులు ఎర్ర స్వామి, మోతి నగర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు శోభారాజన్, నాగరాజు, సద్గుణ రెడ్డి, అంజిరెడ్డి కూకట్‌పల్లి నియోజకవర్గ మహిళా మోర్చా నాయకులు,బీజేపీ నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

## నేడు వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం

**నిజాంపేట్, జూన్ 19, ప్రభాతవార్త**

చెట్ల కొమ్మల తొలగింపు, నిర్వహణ పనుల కారణంగా నేడు నిజాంపేట్ విద్యుత్ శాఖ పరిధిలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు నిజాంపేట్ ఏఈ ఒ ప్రకటనలో తెలిపారు.ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు 11 కేవీ డబుల్ బెడ్‌రూమ్ ఫీడర్ పరిధిలోని జర్నలిస్ట్ కాలనీ, డబుల్ బెడ్‌రూమ్ కాలనీలు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది.అదే విధంగా మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు 11 కేవీ రాజధాని ఫీడర్ పరిధిలోని నిజాంపేట్ గ్రామం, గ్రామపంచాయతీ పరిసర ప్రాంతాలు, రెడ్డీస్ అవెన్యూ, కుమ్మరి బస్తీ, సాయిబాబా కాలనీ, రేష్మా ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడనుంది.విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ అధికారులు కోరారు.

**బాచుపల్లి పరిధిలో**

నేడు బాచుపల్లి విద్యుత్ శాఖ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు టీజీఎస్‌పీడీసీఎల్ అధికారులు తెలిపారు.ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు 11 కేవీ అపర్ణ ఫీడర్ పరిధిలోని బొల్లారం ఇండస్ట్రియల్ ఏరియా, అపర్ణ ప్రొఫైల్స్, కోకాకోలా ఇండస్ట్రియల్ ఏరియా, సాయి అనురాగ్ కాలనీ, కావ్య అవెన్యూ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. అదే విధంగా మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు 11 కేవీ ఎస్ఎంఎస్ ఫీడర్ పరిధిలోని బొల్లారం ఇండస్ట్రియల్ ఏరియా, ఎస్ఎంఎస్ కంపెనీ, టీనా ల్యాబ్స్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడనుంది.విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని బాచుపల్లి టీజీఎస్‌పీడీసీఎల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ. శశిధర్ కోరారు.

**బేగంబజార్ సిబిడి పరిధిలో**

**బేగంబజార్,జూన్ 19 ప్రభాతవార్త:** బేగంబజార్ సిబిడి పరిధిలో విద్యుత్ మరమ్మత్తుల కారణంగాశనివారం 11 కెవి విద్యుత్ ఫీడర్లలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు బేగంబజార్ డివిజనల్‌ఇంజనీర్ అన్నయ్య తెలిపారు.11 కెవి సీతారాంపేట్ ఫీడర్ పరిధిలో ఉదయం 9గంటల 30నిమిషాల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు బోయిగూడ కమాన్,సర్దార్‌బేగ్‌సాబ్ దర్గా,నమాజ్‌గ్రౌండ్,దోబీఘాట్,అఫ్జల్‌సాగర్,మజీద్,చార్‌కందిల్, ఆగాపురా పంక్షన్‌హాల్ విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు.

11 కెవి గోషామహాల్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2గంటల 30 నిమి షాల నుంచి సాయంత్రం 5గంటల వరకు ప్రాంతాల్లో బేగంబ జార్,జోషివాడి,ఎసిపి ఆఫీస్ విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్న ట్లు బేగంబజార్ డివిజనల్ ఇంజనీర్ అన్నయ్య తెలిపారు.

**మైలార్‌దేవ్‌పల్లి జూన్ 19 ప్రభాతవార్త:** విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 20వ తేదీ శనివారం ఉదయం 9 గంటలు నుంచి మధ్యాహ్నం 12 గంటలు వరకు హుడాకాలనీ, శివాజీ నగర్,చిక్ చావనీ,నౌ నెంబర్ రోడ్డు,పాండు రంగా నగర్ ప్రాంతాలలో ,మధ్యాహ్నం 2 నుంచి 5 గంటలు వరకు పాండు రంగానగర్,శివాజీనగర్,సిసిఎండి బస్తీలలో,2 గంటలు నుంచి 5 గంటలు వరకు అసద్ బాబానగర్,కిషన్ బాగ్,మహమూద్ నగర్ తదితర ప్రాంతాలలో విద్యుద్ సరఫరాను నిలిపివేయనున్నట్లు మీరాలం ఏడిఈ వెంకటేష్ గౌడ్ తెలిపారు.

## ముందే అభివృద్ధి పనులు పూర్తి చేయాలి


మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతి పత్రం అందజేస్తున్న ఊరేగింపు కమిటి చైర్మన్ మధు సూధన్‌యాదవ్,కమిటి ప్రతినిధులు

**చార్మినార్,జూన్ 19 ప్రభాతవార్త :** ఆషాఢ మాసం బోనాల జాతర ఉత్సవాలు ప్రారంభానికి ముందే పాతనగరంలోఅన్ని అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కోరుతూ భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి చైర్మన్ మల్యాల మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో కమిటి ప్రతినిధులు రాష్ట్ర బి.సి.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.గత సంవత్సరం బోనాల జాతర ఉత్సవాలకు సంబంధించిన అభివృద్ధి పనులు ఇంకా కొన్ని దేవాలయాలు వద్ద పూర్తిగా జరగలేదని విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లామని కమిటి అధ్యక్షులు మధుసూధన్ యాదవ్ తెలిపారు.బోనాల జాతర ఉత్సవాలకు సంబంధించి సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామి ఇచ్చారని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఊరేగింపు కమిటి మాజీ చైర్మన్లు గాజుల.అంజయ్య,రాకేష్ తివారీ,జనగామ మధుసూధన్ గౌడ్,జి.రాఘువేందర్ పాల్గొన్నారు.

## సింగాడకుంటలో సమస్యలపై శంకారావం


స్థానికుల సమస్యలను అడిగి తెలుసకుంటున్న మన్నె గోవర్ధన్‌రెడ్డి.

**జూబ్లీహిల్స్, జూన్ 19, ప్రభాతవార్తః** బంజారాహిల్స్ డివిజన్ పరిధిలోని సింగాడకుంటలో సమస్యలపై సమరం కార్యక్రమంలో భాగంగా ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మన్నె గోవర్ధన్ రెడ్డి స్థానిక ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.గత రెండు సంవత్సరాలుగా డ్రైనేజీ సమస్య ఉందని స్థానికులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. సమస్యపై తక్షణమే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని జలమండలి మేనేజర్ అభిషేక్, లైన్మెన్ మహేష్‌లతో మన్నె గోవర్ధన్‌రెడ్డి మాట్లాడి సమస్య తీవ్రతను వివరించారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో నెలకొన్న తీవ్రమైన తాగునీటి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. నాలుగు వీధుల్లో రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, జీహెచ్ఎంసి అధికారులతో చర్చించి వెంటనే కొత్త రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మన్నె గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని, ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతూ, ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం వచ్చే వరకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావుల విజయ్ కుమార్, శంకర్ ముదిరాజ్, అనసూయ, పాతర్ల నరసింహ, విజయ్ ఆటో, వెంకటమ్మ, కిష్టమ్మ, విజయ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేరెళ్ల వేణుమాధవ్ మిమిక్రీ కళా ప్రపంచంలో ఒక ధృవతార

### ..మాజీ మంత్రి, ప్రముఖ హాస్యనటుడు బాబుమోహన్


మాజీ మంత్రి, ప్రముఖ హాస్యనటుడు బాబుమోహను సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి జూన్ 19 ప్రభాతవార్త :** ప్రముఖ మిమిక్రీ కళాకారుడు నేరెళ్ల వేణుమాధవ్ అంతర్జాతీయ స్థాయిలో తెలుగు జాతి కీర్తిని సమున్న తంగా నిలిపారని ప్రముఖ నటుడు బాబూమోహన్ కొనియాడారు. శుక్రవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలోని కళాదీక్షితులు వేదికపై గానసభ, ఆనందలహరి , భవిరి ఆర్ట్స్ , హైదరాబాద్ మాజిషియన్స్, మావా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో త్రియం (మ్యాజిక్, మైమ్, మిమిక్రీ) సప్తాహంలో భాగంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బాబు మోహన్ పాల్గొని ప్రసంగించారు. నేరెళ్ల వేణుమాధవ్ కు ఎంతోమంది ప్రత్యక్ష, ఏకలవ్య శిష్యులు ఉన్నారని, . నేటి తరం కళాకారులు ఆయన స్థాయిని అందుకోవడానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. అలాగే, తన జన్మదినం ఏప్రిల్ 14న అని, ఆరోజే బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి కావడంతో, తాను పుట్టినరోజు వేడుకలు జరుపుకోకుండా అంబేద్కర్ జయంతిని మాత్రమే నిర్వహిస్తానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమానికి కిన్నెర రఘురాం అధ్యక్షత వహించగా మ్యాజిక్, మిమిక్రీ, మైమ్ కళాకారుల ప్రదర్శనలతో గానసభ ప్రాంగణం అలరించింది. మల్లం రమేష్ స్వాగతంపలకగా నేరెళ్ల వేణుమాధవ్ కుమారుడు శ్రీధర్, బాలసాహిత్య రచయిత చొక్కాపు వెంకట రమణ, జబర్దస్త్ రాము, విశ్రాంత ప్రభుత్వ అధికారి పార్థసారథి, సైదులు తదితరులు పాల్గొన్నారు. రామడుగు వసంత్, భవిరి శివ పర్యవేక్షణలో కార్యక్రమం కొనసాగింది.

## నిమ్స్‌లో నర్సింగ్ ఆఫీసర్ల నియామక దరఖాస్తులకు ఆహ్వానం

**జూబ్లీహిల్స్, జూన్ 19, ప్రభాతవార్తః**

ఒప్పంద ప్రాతిపదికన నర్సింగ్ ఆఫీసర్స్ నియామకానికి నిమ్స్ ఆసుపత్రి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్ సత్యనారాయణ శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని, వారికి కన్సాలిడేటెడ్ రెమ్యురేషన్ కింద నెలకు రూ. 32,682 చెల్లిస్తామన్నారు. ఆసక్తి ఉన్న వారు నిమ్స్ వెబ్‌సైట్ నిమ్స్.ఎడ్యు.ఇన్ సందర్శించి ఇతర వివరాలను, దరఖాస్తు ప్రక్రియను గమనించవచ్చన్నారు. ఈ నెల 25లోగా ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.


FORM NO.2 SUMMONS FOR SETTLEMENT OF ISSUES (Order V Rules 3 & 5)
IN THE COURT OF THE HON'BLE II ADDL DISTRICT JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT
AT :: Medchal
O.S No. 439 of 2022
(Old OS No. 03 of 2020 XVI ADJ AT :: MALKAJGIRI)

Between:
Late Sri S.Padma Reddy through LR's & 2 others ......Plaintiffs
AND
The Joint Collector, Medchal Mandal, MM Dist., & others ....Defendants

To,
D9) Vanga Chandhra Shekhar Reddy S/o.V.Rama Krishna Reddy, R/o.1-1-298/A/1/B,Vasundhara Residency, Ashok Nagar, Hyderabad.500020.
D10) J.RamanaRao,S/o. Rama Rao C/o.Vanga Chandhra Shekhar Reddy, S/o.V.Rama Krishna Reddy, R/o.1-1-298/A/1/B,Vasundhara Residency, Ashok Nagar,Hyderabad.500020.
....Defendants

Whereas the **above mentioned plaintiffs** have instituted a suit against you for **Declaration of Title**. You are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the **21th July 2026 at 10-30 O' clock**, In the forenoon to answer the claim, and further you are hereby directed to file Within 30 days of service of summon a written statement of your defense And to produce on the said day all documents in your possession or power upon Which you base your defense.

Take notice that in default of your appearance and to file your written Statement within 30 days the suit will be heard and determined in your absence.

GIVEN under my hand seal of this court this 15th Day of June 2026.

Sd/- **M.KANAKADURGA, Advocate**
H.No19-4, Niharika Nivas, Gautam Nagar Road, Near Rail Gate, Malkajgiri
Medchal-Malkajgiri Dist 500 047
Cell No: 9030484458

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT
AT: MEDIPALLY
O.S NO. 301 OF 2026

Between:
**Smt. Veni Sudershan & Others** ....Plaintiffs
AND
**1. The Tahsildar,** Narapally Mandal, Medchal-Malkajgiri Dist.
**2. All concerned** ...Defendants

Please take notice that, the plaintiffs have filed OS. NO. 301 OF 2026 for declaring them as legal heirs of Late P. Sudershan, Salarjung Kancha Village, Parvathapur Gram Panchayat, Medipally Mandal, Medchal-Malkajgiri District And the matter is posted to 15-7-2026.

**SCHEDULE OF THE PROPERTY**

All the open piece land marked Plot bearing No.E/62, Admeasuring 360.00 Sq.Yards, equivalent to 300.96 Sq.Mtrs, in survey Nos. 12, 13, 19, 20 and 21 Situated at Salarjung Kancha Village, Parvathapur Gram Panchayat, Ghatkesar Mandal, Ranga Reddy District and bounded by:
NORTH : Plot No.E/63,
SOUTH : Plot No.E/61,
EAST : Plot No.E/111,
WEST : 30' wide Road

Therefore if anybody having any claim or objection may attend before the Honorable I Addl. Junior Civil Judge, Medchal-Malkajgiri Dist, At: Medipally, on **15-7-2026 at 10-30 A.M** either personally or through advocate, failing which the matter may be decided in your absence.

**K. Suresh,**
**K. Srinivas Rao**
**Advocates**
Office No.1-102/3, Mallikarjuna Nagar, Peerzadiguda, Medipally, Hyd-500092, **Cell: 9515949658.**
**(counsel for the Plaintiffs)**

## బస్తి సంక్షేమానికి సహకారం అందిస్తాం



రాధాధీరజ్‌రెడ్డికి సన్మానిస్తున్న కాలనీ ప్రతినిధులు

**ఎల్.బి.నగర్, జూన్ 19 ప్రభాతవార్త:** నూతన కార్యవర్గం బస్తి సంక్షేమానికి కృషి చేయాలని, అందుకు అవసరమైన సహకారాన్ని అందిస్తామని ఆర్కేపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ సాయి బాబానగర్ బస్తి ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎన్నికైన రఘునందన్ కమిటీ సభ్యులు శుక్రవారం మాజీ కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఆమె శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ బస్తీలో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిశీలించి అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. బస్తీ అభివృద్ధి సంక్షేమానికి తాము ఎల్లవేళలా అండగా నిలుస్తామన్నారు.

## జూలై 2న ఉప్పల్ భగాయత్‌లో టిఆర్ఎస్ భూపోరాటం

### భగాయత్ భూముల ఆక్రమణకు ఉద్యమకారుల పిలుపు



సమావేశంలో భూపోరాటంపై వివరిస్తున్న టిఆర్ఎస్ నాయకులు గోపు సదానంద్, నరేష్, వింధ్యారాణి తదితరులు

**ఉప్పల్, జూన్ 19 ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమం కోసం పోరాటం చేసిన ఉద్యమకారులకు ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని పలువురు ఉద్యమకారులు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం చిలుకానగర్‌లోని ఒక ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఉద్యమకారుల సదస్సులో వివిధ పార్టీలకు చెందిన ఉద్యమకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జీ గోపు సదానంద్, గ్రేటర్ టిఆర్ఎస్ ఇంచార్జీ దూగుంట్ల నరేష్, జెఏసి నేత నల్ల రాధాకృష్ణ, సంపత్ రావు, వింధ్యారాణి, ఈగ సంతోష్, నందికొండ శ్రీనివాస్‌రెడ్డి, నెర్థం భాస్కర్ గౌడ్, జి.సత్య రాజ్ గౌడ్, రాణి రెడ్డి, సంధ్యారాణి, అనిల్, రాం కోటి, సకినాల ప్రసాద్, గోనె అంజయ్య, పవన్, చింతల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం కోసం పోరాటం చేసిన కార్యకర్తలకు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ చేసిందేమి లేదన్నారు. ఉద్యమకారుల పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, కమిటిల పేరుతో కాంగ్రెస్ పార్టీ కాలయాపన చేస్తుందని దుయ్యబట్టారు. తెలంగాణ రక్షణ సేన పార్టీకి ఉద్యమకారులు అండగా ఉంటున్నారని, జూలై 2వ తేదిన ఉద్యమకారులకు భూములు ఇవ్వాలని ఉప్పల్ భగాయత్‌లో భూఆక్రమణ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా సుమారు లక్ష మంది తరలివస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యమకారులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా పండ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి, ఆగారెడ్డి, ఎం.రాజేష్ తదితరులు

**ఉప్పల్, జూన్ 19 ప్రభాతవార్త :** ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా ఉప్పల్ సర్కిల్ పరిధిలోని చిలుకానగర్, రామంతాపూర్‌లలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిలుకానగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ములకపల్లి రాజేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చిలుకానగర్ చౌరస్తాలో జరిగిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో దేశాన్ని ఏకం చేశారని, న్యాయ్ గ్యారెంటీలతో పేదలకు భరోసా ఇచ్చారని కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఆకిటి ఆగారెడ్డి, ములకపల్లి రాజేష్ ముదిరాజ్, బి.చైతన్యగౌడ్, బొట్టు రాజేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా రామంతాపూర్ ప్రధాన రహదారిలో రాజీవ్‌గాంధీ విగ్రహం రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు కంది ఆగిరెడ్డి, ఎండి.రఫీక్, వల్లపు శ్రీకాంత్, కంది శ్రవణ్‌రెడ్డి, గణేష్‌నాయక్, సందీప్, బాలయ్య పాల్గొన్నారు.

## పదో తరగతి వరకు ఉచిత విద్య.. ఇద్దరు బాలికలకు చేయూత..



**నేరెడ్ మెట్, జూన్ 19,ప్రభాతవార్త :** ఆర్థిక ఇబ్బందులతో చదువు కొనసాగించలేని ఇద్దరు పేద విద్యార్థినులకు మానవసేవే మాధవసేవ గ్రూప్ అండగా నిలిచింది. మల్కాజిగిరి ఇందిరా నెహ్రూ నగర్‌కు చెందిన సంగీత కుమార్తె రిషిత (6వ తరగతి), స్రవంతి కుమార్తె లాస్య (1వ తరగతి) సర్వోదయ పాఠశాలలో చదువుతున్నారు. కుటుంబ పరిస్థితులు బలహీనంగా ఉండటంతో వారి విద్యాభారం భరించడం తల్లులకు కష్టంగా మారింది.ఈ విషయాన్ని స్థానికులు, పాఠశాల ఉపాధ్యాయులు గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు దృష్టికి తీసుకురాగా, ఆయన గ్రూప్ సభ్యులకు వివరించారు. దీంతో స్పందించిన కుమ్మరి రాజు ,రిషికుమార్ రెడ్డి, ఉదారి లక్ష్మణ్ ,చిరంజీవి, బాలరాజ్,అబ్దుల్ కాలం, రాధిక, అహ్మద్ అలీ ఖాన్ ,అనిత, కృష్ణ, శ్రీధర్,పూర్ణ రావు 13 మంది సభ్యులు కలిసి ఇద్దరు విద్యార్థినుల వార్షిక ఫీజుల కోసం రూ.13 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా కుమ్మరి రాజు మాట్లాడుతూ, విద్యార్థినుల చదువులు ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగేందుకు పదో తరగతి వరకు అవసరమైన విద్యా ఖర్చులను"మానవసేవే మాధవసేవ గ్రూప్ భరిస్తుందని ప్రకటించారు. పేదరికం కారణంగా ఏ చిన్నారి కూడా చదువుకు దూరం కాకూడదన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.గ్రూప్ సభ్యుల సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల విద్యార్థినుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ రషీద్, అనిత, రాధికతో పాటు పలువురు గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్‌పై అపోహలు సృష్టిస్తున్న ప్రతిపక్షాలు : బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్‌చందర్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న రామచంద్రరావు

**ఎల్.బి.నగర్, జూన్ 19 ప్రభాతవార్త:** ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రతిపక్ష రాజకీయ పార్టీలు ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామ్‌చందర్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. 2002 సంవత్సరం తర్వాత సమగ్ర ఓటర్ల జాబితా సవరణ పూర్తి స్థాయిలో జరగలేదని అందుకే ఎన్నికల సంఘం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. నాగోల్‌లో శుక్రవారం ఎస్ఐఆర్‌పై అవగాహన సదస్సు, బూతుల ఏజెంట్ల సమావేశం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఐఆర్ ద్వారా అర్హులైన ఓటర్లకు ఎటువంటి నష్టం జరగదని నకిలీ ఓట్లను గుర్తించి తొలగించడం కొత్తగా అర్హత పొందిన వారిని జాబితాలో చేర్చడం ఎన్నికల వ్యవస్థను మరింత పారదర్శకంగా మార్చడమే దీని లక్ష్యం అన్నారు. అర్హులైన ఒక్క ఓటర్ కూడా జాబితా నుంచి తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి బూతును సమగ్రంగా పరిశీలించి ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ వారి నమ్మకాన్ని నిలబెట్టుకున్న వారే నిజమైన నాయకులుగా ఎదుగుతారని, ప్రజల విశ్వాసమే రాజకీయ నాయకులకు అతిపెద్ద బలమని అన్నారు. నాయకులు, కార్యకర్తలు ఎలాంటి విభేదాలకు తావివ్వకుండా సమిష్టిగా పనిచేస్తూ తెలంగాణలో ప్రతి ఎన్నికల్లో బిజెపి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే అసలు లక్ష్యమని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. సమిష్టి కృషితో తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా శక్తివంతమైన దేశంగా ఎదిగిందని, దేశ ప్రతిష్ఠ అంతర్జాతీయ స్థాయిలో మరింత పెరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జాతీయ కార్యదర్శి అల్కాగుర్జర్, ఎస్ఐఆర్ జోన్ ఇన్‌చార్జ్ మర్రి శశిధర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎల్‌బీనగర్ ఇన్‌చార్జ్ సామ రంగారెడ్డి, నాయకులు శేఖర్‌జి, రంగ నర్సింహగుప్తా, కొప్పుల నరసింహారెడ్డి,ఎలిమినేట్ జంగారెడ్డి, పాల్గొన్నారు.

## పెద్ద చెరువు గుడిసెవాసులకు డబుల్ ఇళ్లు : ఎన్వీఎస్ఎస్



పెద్ద చెరువు గుడిసెవాసులతో సమావేశమైన మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్, కక్కిరేణి చేతన తదితరులు

**రామంతాపూర్, జూన్ 19 ప్రభాతవార్త :** రామంతాపూర్ పెద్ద చెరువులో గుడిసెవాసులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని గతంలో తాను హైడ్రా కమిషనర్ రంగనాద్‌ను ఒప్పించి ఇళ్లు కేటాయించే విధంగా చర్యలు తీసుకున్నానని మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం మాజీ కార్పొరేటర్ కక్కిరేణి చేతన, ఇతర నాయకులతో కలిసి చెరువు వద్ద ఉన్న గుడిసెవాసులను కలుసుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెరువు సమీపంలో ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న నిర్వాసితులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లను కేటాయించాలని గతంలో తాను హైడ్రా కమిషనర్ రంగనాథ్ కలిసి ఒప్పించినట్లు తెలిపారు. దీనికి హైడ్రా కమిషనర్ స్పందించి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను సాంక్షన్ చేయించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఇళ్లను మంజూరు చేసిన విషయాన్ని లబ్దిదారులకు వివరించారు. అందరికీ త్వరలోనే ఇళ్లు వస్తాయని ఆయన భరోసా ఇచ్చారు. ప్రభుత్వం అధికారికంగా డబుల్ బెడ్రూమ్ ఇళ్లను కేటాయించి, అప్పగించిన చేసిన తర్వాతే ఇక్కడి గుడిసెలను ఖాళీ చేయాలని సూచించారు. బాధితులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ మాజీ కార్పొరేటర్ కక్కిరేని చేతన హరీష్, సీనియర్ నాయకులు సంజయ్ పటేల్, వి.సోమశేఖర్ గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు చెల్లోజు ఎల్లాచారి, చింతకింది ప్రవీణ్, బొమ్మగోని రఘుపతి గౌడ్, జిల్లేల రవీందర్ రెడ్డి, కట్ట భాస్కర్ పాల్గొన్నారు.

## పాత పద్ధతిలోనే రైతులకు ఎరువులు ఇవ్వాలి : పెత్తుల్ల పుల్లారెడ్డి



పుల్లారెడ్డి ఆధ్వర్యంలో భాగ్యనగర్ సొసైటీ వద్ద ఆందోళన చేస్తున్న రైతులు మర్రి లింగారెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, జూన్ 19 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కొత్తగా తీసుకొచ్చిన యూరియా యాప్ వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ ఈ నేపథ్యంలో తక్షణమే యాప్‌ను రద్దు చేసి పాత పద్ధతిలోనే రైతులకు యూరియా ఇవ్వాలని భాగ్యనగర్ రైతు సేవా సహకార సంఘం మాజీ ఛైర్మన్ పెత్తుల్ల పుల్లారెడ్డి డిమాండ్ చేశారు. సొసైటీ పరిధి కిందకు వచ్చే వివిధ గ్రామాల రైతులకు కాకుండా స్థానికేతర రైతులకు నాదర్‌గుల్ భాగ్యనగర్ సొసైటీ కార్యాలయంలో ఉన్న ఎరువుల విక్రయ కేంద్రంలో యూరియా ఇవ్వడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. పుల్లారెడ్డితో పాటు రైతులు మర్రి లింగారెడ్డి తదితరులు ఆగ్రహం వ్యక్తం చేసి ఇతర రైతులతో కలిసి విక్రయ కేంద్రం షెట్టర్‌కు తాళం వేశారు. ఈ సందర్భంగా పుల్లారెడ్డి మాట్లాడుతూ యూరియా యాప్ ఓపెన్ కాకపోవడం వల్ల నాదర్‌గుల్, కుర్మల్‌గూడ, బడంగ్‌పేట్, అల్మాస్‌గూడ రైతులకు యూరియా ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో ఆకుకూరలు, కూరగాయల పంటలపై జీవనోపాధి పొందే రైతులు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ఇక్కడి రైతులకు ఇవ్వాల్సిన యూరియాను ఆమన్‌గల్, కడ్తాల్, కందుకూరు, ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాలకు చెందిన రైతులు నాదర్‌గుల్‌కు వచ్చి తీసుకెళ్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇక్కడి రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పాత పద్ధతిలోనే యూరియా విక్రయాలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే రైతుల ఆందోళనకు స్పందించిన వ్యవసాయాధికారి నాదర్‌గుల్‌కు వచ్చి సర్దిచెప్పడంతో యూరియా విక్రయ కేంద్రం షెట్టర్ తెరిచారు.

## ఉప్పల్‌లో చైన్ స్నాచింగ్ ..వెంటాడి పట్టుకున్న స్థానికులు

**ఉప్పల్, జూన్ 19 ప్రభాతవార్త :** కస్టమర్ వేషంలో కాస్మోటిక్ షాపులోకి ప్రవేశించిన ఒక నిందితుడు మహిళ మెడలోని పుస్తెలతాడు లాక్కుని పరారయ్యేందుకు యత్నించిన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. మహిళ కేకలు వేయడంతో అక్కడే ఉన్న కొందరు వినియోగదారులు నిందితుడిని వెంబడించి పట్టుకుని పోలీసులకు అప్పగించారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. ఉప్పల్ హనుమసాయి కాలనీలోని శ్రీ సాయి కాస్మెటిక్స్ షాప్‌లో వెంకట్‌రెడ్డినగర్‌కు చెందిన కాసుల సంధ్య (35) ఉద్యోగిగా పనిచేస్తోంది. అయితే శుక్రవారం మధ్యాహ్నం 12.50 గంటల సమయంలో ఓ యువకుడు కస్టమర్‌గా దుకాణంలోకి వచ్చి ఫేస్ వాష్ క్రీమ్ ధర గురించి అడిగాడు. దీంతో సంధ్య వస్తువు చూపించేందుకు వెనక్కి తిరిగిన సమయంలో, అతడు ఆమె మెడలో ఉన్న సుమారు 37 గ్రాముల బంగారు మంగళసూత్రాన్ని బలవంతంగా లాక్కొని అక్కడి నుంచి పరుగులు తీశాడు. ఘటనతో షాక్‌కు గురైన సంధ్య వెంటనే బయటకు వచ్చి కేకలు వేస్తూ దుండగుడిని వెంబడించింది. ఇదే సమయంలో షాపు వద్దకు వచ్చిన ఓ కస్టమర్ అప్రమత్తమై పారిపోతున్న నిందితుడిని వెంటాడాడు. ఉప్పల్ మండే మార్కెట్ ప్రాంతంలో అతడిని పట్టుకుని తిరిగి బాధితురాలి వద్దకు తీసుకొచ్చారు. అనంతరం స్థానికులు నిందితుడిని ఉప్పల్ పోలీసులకు అప్పగించారు. పోలీసుల విచారణలో నిందితుడిని బానోతు శ్రీనివాస్ (21)గా గుర్తించారు. ఇతడు కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం యాచారం గ్రామ పరిధిలోని సజ్జనాయక్ తండాకు చెందినవాడని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఎస్.ఆర్.నగర్‌లో ఉన్న ఓ హాస్టల్‌లో ఉంటూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నట్లు వెల్లడించారు. నిందితుడు స్నాచింగ్‌కు పాల్పడిన దృశ్యాలు షాప్‌లోని సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి. అతడి వద్ద నుంచి అపహరించిన బంగారు మంగళసూత్రాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా, జ్యూడీషియల్ రిమాండ్‌కు పంపించినట్లు తెలిపారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించుకోవాలి : మంత్రి శ్రీధర్‌బాబు



**ఎల్.బి.నగర్, జూన్ 19 ప్రభాతవార్త:** ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించుకోవాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ పరిధిలోని గాయత్రిపురంలోని వరసిద్ధి వినాయక దేవాలయ ముఖద్వారాన్ని, ఆలయంలో నిర్మించిన నూతన భవనాన్ని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తా, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తి భావంతో పాటు సేవా కార్యక్రమాలు కూడా చేపట్టాలన్నారు.

### మేడిపల్లి సిఐగా జలంధర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరణ

**ఉప్పల్, జూన్ 19 ప్రభాతవార్త :** మేడిపల్లి సిఐగా జలంధర్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సిఐగా విధులు నిర్వహించిన చింత శంకరయ్యను హయత్‌నగర్‌కు బదిలీ చేసి ఆయన స్థానంలో జలంధర్‌రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జలంధర్‌రెడ్డి మాట్లాడుతూ మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. నేరాల నియంత్రణ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తామని తెలిపారు. ప్రజలు తమ ఫిర్యాదులపై నేరుగా కలిసి ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా నూతన సిఐ జలంధర్‌రెడ్డిని పలువురు ఘనంగా సత్కరించారు.

## కాలనీల సమస్యలపై జడ్‌సికి వినతి పత్రం



నాదర్‌గుల్ డివిజన్ సమస్యలు వివరిస్తున్న బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి

**సరూర్‌నగర్, జూన్ 19 ప్రభాతవార్త:** నాదర్‌గుల్ డివిజన్‌లోని కాలనీల సమస్యలను పరిష్కరించాలని ఏఐసిసి విచార్ విభాగ్ కో-కన్వీనర్ బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి శంషాబాద్ జోనల్ కమీషనర్ చంద్రకళను, సూపరింటెండెంట్ ఇంజనీర్ డి.కిష్టప్పను కోరారు. ఈ మేరకు వారిని కలిసి వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకహిల్స్, మారుతీనగర్, అరవింద్‌నగర్‌లలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో యుద్ధప్రాతిపదికను సమస్యలను పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీల ప్రతినిధులు లింగం యాదవ్, రమాదేవి, వెంకట నారాయణ రావు, రూప, నారియా నాయక్, కనకాచారి, మల్లేష్, హరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదినాన్ని కేకు కట్ చేసి జరుపుతున్న డిసిసి అధ్యక్షుడు, టియుఎఫ్ఐడిసి ఛైర్మన్ చల్లా నర్సింహారెడ్డి,కాంగ్రెస్ నేతలు

## నేరెడ్‌మేట్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా వెంకటయ్య




**నేరెడ్‌మెట్ , జూన్ 19,ప్రభాతవార్త :** నేరెడ్ మెట్ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ)గా ఇన్‌స్పెక్టర్ ఏ. వెంకటయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు సత్వర, పారదర్శక పోలీసు సేవలు అందించడం తన ప్రథమ కర్తవ్యమని తెలిపారు. పోలీసు శాఖపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందించేలా పనిచేస్తూ, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామన్నారు. నేరాల నివారణ, బాధితులకు న్యాయం చేయడం, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరిస్తూ తమ పరిసరాల్లో అనుమానాస్పద ఘటనలు గమనిస్తే వెంటనే సమాచారం అందించాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం: షేక్ అక్బర్



విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేస్తున్న మలక్ పేట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి షేక్ అక్బర్ తదితరులు

**మలక్ పేట, జూన్ 19, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మలక్ పేట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి షేక్ అక్బర్ పేర్కొన్నారు. ఏఐసిసి జాతీయ నాయకులు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో షేక్ అక్బర్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశ్వక్ ఖాన్, ధర్మేందర్, సంతోష్, సాయి కిషోర్, బొట్టు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి



కేక్ కట్ చేస్తున్న టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్, చైర్మన్ చెకోలేకర్ లక్ష్మి, చిత్రంలో డైరెక్టర్ ప్రత్యూష, నాయకులు మహేష్, లింగాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు

**మలక్ పేట, జూన్ 19, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందని టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్, హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెకోలేకర్ లక్ష్మి లు పేర్కొన్నారు. ఏఐసీసీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని మలక్ పేట్ సలీం నగర్ లో వారి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందని తెలిపారు. ఏఐసీసీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ కాబోయే ప్రధాని అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రత్యూష, ముసారాంబాగ్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ గౌడ్, నాయకులు మహేష్, షాహిద్ రాహుల్ సింగ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదల సొంతింటి కల సాకారం : పారిజాత



ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభిస్తున్న పారిజాత

**సరూర్‌నగర్, జూన్ 19 ప్రభాతవార్త:** పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సాకారం చేస్తున్నదని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి స్పష్టం చేశారు. మహేశ్వరం నియోజకవర్గం జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్ నాదర్‌గుల్ డివిజన్‌లోని టెలికాం కాలనీలో ఇందిరమ్మ ఇంటి పథకం లబ్ధిదారుడు బొల్లంపల్లి నర్సింహ గృహ ప్రవేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నర్సింహ కుటుంబ సభ్యులతో కలిసి ఆమె ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇళ్లు లేని పేద కుటుంబాలకు కాంగ్రెస్ సర్కార్ అండగా ఉండి ఇందిరమ్మ పథకం ద్వారా ఇళ్లు మంజూరు చేస్తున్నదని తెలిపారు.కార్యక్రమంలో ఎదుల్ల ప్రతాప్‌రెడ్డి, జెల్ల రమేష్‌గౌడ్, వినోద్ నాయక్,విసిపి రెడ్డి, రంజిత్‌రెడ్డి,పర్వతాల్‌గౌడ్, యాదగిరి రావు పాల్గొన్నారు.

## బాలాపూర్ బొడ్రాయి పండుగకు సబితమ్మకు ఆహ్వానం



సబితా ఇంద్రారెడ్డికి ఆహ్వాన పత్రాన్ని అందజేస్తున్న కళ్లెం ఎల్లారెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, జూన్ 19 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్‌లోని బాలాపూర్‌లో ఈ నెల 25వ తేదీ నుండి 28వ తేదీ వరకు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ బొడ్రాయి పునః ప్రతిష్టాపనోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ ఉత్సవ కమిటీకి చెందిన పలువురు స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని ఆహ్వానించారు. గురువారం సాయంత్రం జిల్లెలగూడ ఆర్‌సిఐ రోడ్డులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సబితారెడ్డిని కలిసిన వారు బొడ్రాయి పండుగకు సంబంధించిన ఆహ్వాన పత్రాన్ని అందజేసి ఆహ్వానించారు. సబితా ఇంద్రారెడ్డిని కలిసిన వారిలో కళ్లెం ఎల్లారెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, చిగిరింత శ్రీరాంరెడ్డి, జూకంటి సురేష్‌గౌడ్, అరవింద్‌గౌడ్‌లతో పాటు పలువురు ఉన్నారు.

## రామ్మోహన్ గౌడ్‌కు పితృవియోగం..ప్రముఖుల నివాళులు



యాదయ్య గౌడ్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి

**వనస్థలిపురం జూన్19.ప్రభాతవార్త** పిసిసి మాజీ కార్యదర్శి మరియు ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ తండ్రి ముద్దగౌని యాదయ్య గౌడ్( 83) ఆరోగ్యం సరిగా లేకపోవడంతో గురువారం సాయంత్రం వనస్థలిపురం వైదేహి నగర్ కాలనీ లోని వారి నివాసం నందు పరమపదించారు.ఈ విషయం తెలుసుకొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముద్దగౌని యాదయ్య గౌడ్ భౌతిక కాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థించారు.తదుపరి రామ్మోహన్ గౌడ్ ని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.నివాళులు అర్పించిన వారిలో ఇబ్రహీం పట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగా రెడ్డి , రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, టిపిసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్ మధు యాస్కి గౌడ్ , మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్ , మల్కాజ్ గిరి, పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ , తీగల కృష్ణా రెడ్డి , ఉప్పల శ్రీనివాస్ గుప్తా , ఎగ్గే మల్లేశం కురుమ , క్యామ మల్లేష్ కురుమ, మాజీ కార్పొరేటర్లు, పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,ఉన్నారు.

## రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలన్నదే కాంగ్రెస్ కార్యకర్తల ఆకాంక్ష : నవారు మల్లారెడ్డి



అల్మాస్‌గూడలో కేకును కట్ చేస్తున్న నవారు మల్లారెడ్డి

**సరూర్‌నగర్, జూన్ 19 ప్రభాతవార్త:** నిరంతరం ప్రజల మధ్య ఉంటూ బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతున్న రాహుల్ గాంధీ ప్రధాని కావాలన్నదే ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఆకాంక్ష అని జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని శుక్రవారం నాదర్‌గుల్ డివిజన్‌లోని అల్మాస్‌గూడలో మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేకు కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలన్నదే కాంగ్రెస్ శ్రేణుల కోరిక అని తెలిపారు. రాహుల్‌ను స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆలోచనలకు అనుగుణంగా పార్టీ ఆధ్వర్యంలో ప్రజల కోసం పని చేస్తున్నామని మల్లారెడ్డి స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్గారి శ్రీధర్‌రెడ్డి, రామిడి శ్రీనివాస్‌రెడ్డి, నవారు ప్రభాకర్‌రెడ్డి, ఒగం బిక్షపతిరెడ్డి,కె.వంశీ, చంద్రం, కిశోర్ పాల్గొన్నారు.

## జ్యూట్ బ్యాగులు వాడండి ప్లాస్టిక్‌ను నిషేధించండి



శిక్షణ శిబిరంలో పాల్గొన్న దివ్యశ్రీరమణ చక్రవర్తుల

**ఎల్.బి.నగర్, జూన్ 19 ప్రభాతవార్త:** జ్యూట్ బ్యాగులు వాడాలని ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలనిదివ్య చక్ర చారిటబుల్ ట్రస్ట్ అధినేత్రి గురుమాతశ్రీ దివ్య శ్రీరమణ చక్రవర్తుల పేర్కొన్నారు. మహిళలకు ఉచిత జ్యూట్ బ్యాగ్ తయారీ శిక్షణ తరగతుల కార్యక్రమం చైతన్యపురి డివిజన్లో దివ్య చక్ర చారిటబుల్ ట్రస్ట్, శ్రీలక్ష్మీ నారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..మహిళా నైపుణ్యత, అభివృద్ధి సాధికారత కొరకు జ్యూట్ బ్యాగ్ తయారీ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ప్లాస్టిక్ బ్యాగుల వాడకం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. జ్యూట్ బ్యాగుల వాడకం వల్ల కలిగే లాభాల గురించి ప్రచారం చేపట్టాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమదైన శైలిలో వ్యాపారం ప్రారంభించి ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. ఈ సందర్భంగా చైతన్యపురి డివిజన్‌లోని శారద మహిళ మండలి మహిళ సంఘాల మహిళలకు ఉచిత జ్యూట్ బ్యాగ్ తయారీ శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా చైతన్యపురి మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి తాను ఎల్లవేళలా అండగా ఉంటానని, మహిళల అభ్యున్నతి కోసం మరిన్ని కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు, ట్రస్ట్ డైరెక్టర్ రమణాచార్య, చార్టెడ్ అకౌంటెంట్ కొండల్‌రెడ్డి, గంగు శశికాంత్‌రెడ్డి, ట్రైనర్ గూడ గీత, మహిళా మండలి మహిళలు సావిత్రమ్మ, జయశ్రీ, హేమ, కుసుమ, ఉమ, స్వరూప, రేణుక, పవన్‌కుమార్, వీరన్నయాదవ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## మహిళలపై దాడులను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం : ఫైమీద



**హయత్ నగర్, జూన్ 19 ప్రభాతవార్త:** సమాజంలో మహిళలపై దాడులని అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని భారత జాతీయ మహిళా సమాఖ్య రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎండి ఫైమీద అన్నారు. శుక్రవారం రావి నారాయణ రెడ్డి కాలనీ ఫేస్ 2 లోని సిపిఐ పార్టీ కార్యాలయం లో నిర్వహించిన భారత జాతీయ మహిళా సమాఖ్య మండల నిర్మాణ మహాసభలో ఆమె మాట్లాడుతూ ... గంజాయి, డ్రగ్స్, మద్యం లాంటి మత్తు పదార్థాలు విచ్చల విడిగా అందుబాటులో ఉన్నంత కాలం మహిళల పైన దాడులు ఆగవన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ మాట్లాడుతూ.. 131వ రాజ్యాంగ సవరణ బిల్లుని సాకుగా చూపి చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి నియోజకవర్గాల పునర్విభజన బిల్లుని పార్లమెంట్లో ఆమోదం పొందెల చేసారన్నారు. 2023 లోనే పార్లమెంట్లో ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ బిల్లుకి కేంద్రం వెంటనే గెజిట్ విడుదల చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, భారత జాతీయ మహిళా సమాఖ్య రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు కాటి అరుణ, అబ్దుల్లాపూర్ మెట్ మండల అధ్యక్షురాలు నవనీత సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్ పాల్గొన్నారు.